దాచేపల్లి ఇంగ్లీషు - తెలుగు
గ్రామర్ అండ్ కాంపోజిషన్
రచయిత
ఎమ్. వెంకటేశ్వరరావు M. A. L. T., రిటైర్డు హెడ్ మాస్టరు
8వ తరగతి విద్యార్థి మొదలు వి.యు.సి. విద్యార్థి వరకూ చాలా ఉపయోగకరమైనది.
496 పేజీలు - గ్లేజ్ పేపర్ - వెల: రు. 3-00 (పోస్టేజి ప్రత్యేకము)
దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్సు
జనరల్ బజార్, సికింద్రాబాదు. బ్రాంచెస్: హైదరాబాద్-వరంగల్.

సంపుటం 18 సంచిక 196 రిజిస్టరు నం. 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 21-8-1930 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 6 పేజీలు: 10నయాపైసలు
ఆదివారం

దక్షిణదేశ యాత్రాస్థలాలు చూపు
పూర్తి రైలుబండి
30-8-60 న సికింద్రాబాదునుండి బయలుదేరును.
(పూర్తి యాత్ర సినిమాతీయబడును)
బస్సు,రైలు, భోజన,ఫలహార, కాఫీలతోసహా, 17రోజులకు రు. 225 లు రు. 50 లు అడ్వాన్సు చెల్లించి సీటు రిజర్వుచేసుకొనండి.
వి. యల్. సుందర్ రావు,
ఆర్గనైజర్, ఆం.ప్ర కిసాన్ యాత్రా స్పెషల్,
1-1-287/11, జాఫూనగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-20.

101295

అధికార వికేంద్రీకరణద్వారా ప్రజాస్వామ్యాన్ని నిర్దుష్టపరచాలి

భారతీయులపైకూడా కాంగో సేనల దౌర్జన్యం

లుముంబాకు తన విచారాన్ని వ్యక్తపరుస్తూ ప్రధాని శ్రీ నెహ్రూలేఖ

న్యూఢిల్లీ, ఆగస్టు 20

కాంగో రాజధాని లియోపాల్డు విల్లీలో, కాంగో శాంతి భద్రతల పరిరక్షణకై సాయపడడానికి వెళ్ళిన భారతీయాధికారులపైకూడా 18వ తేదీన కాంగో సైనికులు దౌర్జన్యము జరిపారనీ ఇందుకు తన విచారాన్ని వ్యక్తముచేస్తూ తాను కాంగో ప్రధానికి వెంటనే లేఖ వ్రాశాననీ నేడు లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

ఈ సంఘటనలో కొందరు భారతీయులేకాక యు. ఎన్. అధికారులు కూడా కాంగోవారి దౌర్జన్యానికి గురయ్యారట. కాంగోలో శాంతి భద్రతల స్థాపనకుగాను ఇండియా తాను కొంత ఇబ్బందులకు గురికావలసి వచ్చినప్పటికీ సరేనని భావించి కొందరు భారత సైనికుల్ని పంపి సహాయపడుతున్నదన్న విషయము మరువ వలదని శ్రీ నెహ్రూ లుముంబాకు వ్రాసినలేఖలో పేర్కొన్నారు. కాంగో రిపబ్లిక్ పట్ల ఇండియాకు సానుభూతి ప్రదమైన స్నేహభావముఉంది. అయినప్పటికీ భారతీయులపట్ల మొరటుగా ప్రవర్తించి వారిపై దౌర్జన్యం జరుపబడడము విచారకరమైన విషయము అని శ్రీ నెహ్రూ వ్రాశారు ఇలాంటి సంఘటనలు ఇక జరుగబోవని ఆశిస్తూ భారతీయులు తమ కృషి సాగించడానికి సర్వసౌకర్యాలు కల్పిస్తారనే భావిస్తున్నానని నెహ్రూలు ముంబాకు వ్రాసిన లేఖలో అన్నారు.

కెనడా అధికారుల్ని కాంగో సైనికులు హింసించినవాటి సంఘటనలోనే భారతీయులపైకూడా అదేసమయములో దౌర్జన్యము జరిగినట్లు నెహ్రూ వివరించారు.

ఈవేళ లోకసభలో జరిగిన ఒక ప్రకటన ప్రకారము లోకసభలో ఆగస్టు 31న విదేశ వ్యవహారాలపై ప్రధాని నెహ్రూ ప్రతిపాదించే తీర్మానము మీద అంతర్జాతీయ పరిస్థితి చర్చించబడగలదని తెలుస్తున్నది.

లోకసభలో హిందీ, ఇంగ్లీషు తర్జుమా వ్యవస్థకు ప్రయత్నం

లోకసభా వ్యవహారాన్ని ఒకే పర్యాయముగా హిందీ, ఇంగ్లీషు భాషల్లోకి తర్జుమాచేసే వ్యవస్థ ఏర్పాటునకై తాను ప్రభుత్వముతో సమాలోచిస్తున్నట్లు స్పీకర్ శ్రీ అనంతశయన అయ్యంగార్ నేడు ప్రకటించారు. లోకసభలో 80 మంది కి ఇంగ్లీషు తెలియదనీ, మద్రాస్ ప్రాంతాలనుండి వచ్చిన పలువురికి హిందీ తెలియదనీ ఆయన ప్రస్తావించారు 1955తర్వాత ఇంగ్లీషుస్థాయినిగురించి యీవేళ లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో హోంమంత్రిఇచ్చిన అనుబంధ సమాధానాల్ని ఇంగ్లీషులోకి తర్జుమాచేయించి తెలుపవలసిందిగా ఒక మద్రాస్ ప్రాంత సభ్యుడు పదే పదే కోరిన సందర్భంగా స్పీకర్ యీ విషయం వెల్లడించారు.

హిందీభాష : పంత్

లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో హోంమంత్రి శ్రీ పంత్ హిందీ భాష విషయమై రాష్ట్రపతి ఉత్తర్వును అమలుజరిపించేందుకు పథకం తయారు చేయించబడుతున్నదని ప్రకటించారు

రాష్ట్రపతి ఉత్తర్వులో ఇంగ్లీషును గురించిన హామీల ప్రస్తావన లేకందున ఆవిషయం సవరణరూపంలోగాని శాసనరూపంలోగాని తేబడుకుందాఅని శ్రీ రామనాథన్ చెట్టియార్ ప్రశ్నించగా హోంమంత్రి శ్రీ పంత్ 1965 తర్వాత కూడా ఇంగ్లీషు వాడకాన్ని పొడిగిస్తూ రాజ్యాంగంలోని 343నిబంధన ప్రకారం ఒకబిల్లు ప్రవేశపెట్టబడుతుందన్నారు. ఇంగ్లీషు భాషా సంవరకే అమల్లో ఉండాలంటూ ప్రభుత్వం ఇప్పటివరకూ ఏమీఅనుకోలేదని కూడా ఆయనచెప్పారు.

పలువురు హిందీలో ప్రశ్నలువేయగా హోంమంత్రి హిందీలోనే జవాబిచ్చారు. మద్రాస్‌నుండి ఎన్నికైన దర్శినిదము నేట్రకజగం సభ్యుడు శ్రీ ఇ.వి.కె. సంపత్ ఇంగ్లీషులో సారాంశం చెప్పాల్సిందిగా కోరగా శ్రీపంత్ ప్రతిప్రశ్నను తనప్రతి సమాధానాన్ని ఇంగ్లీషులోకి తర్జుమాచేసిచెప్పారు.

ఒరిస్సాలో వరదలు

అనేకచోట్ల రైల్వే లైన్లకు గండ్లు

కలకత్తా, ఆగస్టు 20

ఒరిస్సాలో గత నాల్గురోజుల నుండీ ఎడతెగని వర్షాలు పడటం వలన రైల్వే లైన్లకు అనేకచోట్ల గండ్లుపడినవి. ఫలితంగా వరదలు పొంగినవి. అయితే వరదులలో వరదలు తగ్గుముఖం పట్టినట్లు రాత్రి ఒరిస్సా ప్రభుత్వం ప్రకటించినది బాధితులకు సహాయం చేయబడుతున్నవి. రైళ్ళు రాకపోకలు చాలా చోట్ల నిలిపివేయ బడినవి.

వరదబాధితులకు విరిగా విరాళాలివ్వవలసిందని ఒరిస్సా ముఖ్యమంత్రి డా॥ హరేకృష్ణ మెహతాబ్ విజ్ఞప్తిచేశారు

నర్మదా నది వరదలు

ఇందోర్, ఆగస్టు 20: నర్మదానది నీటిమట్టం రోజురోజుకూ పెరుగుతున్నది రోడ్డు వంతెన పూర్తిగా నీట మునిగింది. బొంబాయి- ఆగ్రా రహదారి మూసివేయబడింది.

గంగానది వరదలు

వారణాసి, ఆగస్టు 2: గంగా నదిలో నీటి మట్టం 23.38 అడుగుల వరకూ పెరిగింది. గత రాత్రి నీటి మట్టం నాల్గు అంగుళాలు తగ్గి తరువాత పెరిగింది. అయితే ఆందోళన అనవసరమని అధికారులంటున్నారు.

పోస్ట్‌మన్ దేశభక్తి

10 ఏండ్లవరకు నెలకు రు. 5 తగ్గించుమని కోరిన వైనం

హైదరాబాద్, ఆగస్టు 20

"స్వాతంత్ర్య దినోత్సవఆనంద పరవశత్వంలో" ఒక పోస్టుమన్ వచ్చే పదేండ్లవరకు తన ప్రతినెల జీతం నుండి రు. 5 కోసుకోనవలసిరదిగా స్వచ్ఛందంగా కోరాడు. పంచవర్షప్రణాళికలకు వినియోగించవలసినదిగా యీ మొత్తాన్నంతా ప్రధానినెహ్రూకు ఆయన విరాళంగా ఇచ్చాడు తన జీతంలో ఈతగ్గింపు వచ్చే నెల మొదట తేదీనుండి అమలుకు రాగలదు. సికింద్రాబాద్ డివిజన్‌లో 12 బీట్ నంబర్‌గల పోస్టుమన్ శ్రీఅక్బర్ ఖాన్ తన లేఖలో క్రిందివిధంగా తెలిపారు: "ఇకముందు యెప్పుడు నేను ఈడబ్బును కోరను. ఇది నేను స్వచ్ఛందంగా ఇస్తున్న విరాళం"

ఆంధ్రప్రాంత ఉపాధ్యాయుల బకాయాలు

చెల్లింపునకు ప్రభుత్వంచేరు. 21 లక్షల మంజూరు

హైదరాబాద్, ఆగస్టు 20

ఆంధ్రప్రాంతంలోని 11 జిల్లా పరిషత్తులకు ఉపాధ్యాయులకు ఇన్వాలిడేషన్ బకాయా బాపతు మొత్తంనుండి 50 శాతం అనగా రు. 21 లక్షలను వెంటనే పంచవలసిందిగా విద్యాశాఖ డైరెక్టరుకు అధికారమివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈవిషయంలో జిల్లాపరిషత్తు అధ్యక్షులు రాయబారంవెళ్లగా ఈనిర్ణయము తీసికొనబడినది. ఈ విషయాన్ని విలేఖరులకు ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తెలుపుతూ, మిగతా మొత్తం 1961 జనవరివాటికి చెల్లింపబడునన్నారు. తుదిగ్రాంటులో నుండి నాలుగింట మూడువంతుల మొత్తాన్ని ప్రతియేట అడ్వాన్సుగాంటుగా చెల్లించుటకు డైరెక్టర్‌కు ప్రభుత్వం అధికారమిచ్చినది.

రాంకోట్ మండల కాంగ్రెసు కార్యదర్శిగా ఉన్న శ్రీ సి. నరహరి అధికార కాంగ్రెస్ అభ్యర్థితో మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసిన కారణాన ఆతనిని తొలగించి ఆపదవిలో శ్రీఎం. నరసింలు నియమింపబడ్డారు.

ధర్మానికి శాస్త్రవిజ్ఞానానికి సంఘర్షణ లేదు

అమెరికా రాయబారితో గోష్ఠిలో జగద్గురు శ్రీ శంకరాచార్య ఉద్బోధ

మద్రాస్, ఆగస్టు 20

మతానికి, శాస్త్రవిజ్ఞానానికి పోటీ ఏమీలేదని శృంగేరి మఠాధిపతి శ్రీ శంకరాచార్య అమెరికా రాయబారి ఎల్సువర్త్ బంకర్ ఆయనను సందర్శించిన సందర్భములో చెప్పారు నేటి శాస్త్ర విజ్ఞానాన్ని అనుసరింపజేసుకోవటములో ప్రాథమిక ధర్మసూత్రాలను మనసులో పెట్టుకొంటే అందువల్ల గొప్ప మేలు చేకూరుతుందని స్వామివారు వాక్రుచ్చారు.

శనివారము (ఆగస్టు 13) నాడు రాయబారి బంకర్ మద్రాసు కామాక్షి కల్యాణ నిలయానికి వెళ్ళి స్వామీజీని సందర్శించారు ఈ సందర్భములో శ్రీ బంకర్ అడిగిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఈ లోకములో సుస్థిర శాంతిని ఎట్లా స్థాపించుకోవచ్చునో జగద్గురువు వివరించారు సుస్థిరమైన శాంతిని యుద్ధము ద్వారా ఎన్నటికీ సాధించలేదు. చెడ్డపని ఎప్పటికీ మంచిని సాధించజాలదు ప్రతి చెడ్డపనీ మరొక చెడుగునే ఫలింపజేస్తుంది. యుద్ధముకూడా అటువంటిదే. ఇహలోక జననమే మొదటిది కాదు. ఇహలోకమరణమే అంత్యము కాదు. మానవుడు చేసిన పాపఫలాన్ని ఈ జన్మలో కాకపోతే ముందు జన్మలోనైన అనుభవింపక తప్పదు. "ప్రజల న్యాయకులు ఈ సత్యాన్ని తెలుసుకొన్నట్లయితే మానవాళిని యుద్ధంలోకి ఈడ్చి, సర్వనాశనానికి దారితీయించరు. యుద్ధం చెడ్డపని అనీ చెడుగువల్ల చెడుగే ఫలిస్తుందని తెలుసుకొన్నప్పుడే వారట్లా చేయకుండా నిగ్రహించుకోగలరు ఈ సత్యాన్ని తెలుసుకుని తిరుగులేని ఈ కర్మసూత్రాన్ని గుర్తెరుగగలగటమే నిజమయిన శాంతికి ఏకైకమార్గము" అని శ్రీ శంకరాచార్య అన్నారు

రాయబారివింకర్ వెంట మద్రాసులోని అమెరికన్ కాన్సుల్ జనరల్ డాక్టర్ సైమన్సు కూడా ఉన్నారు, శ్రీ బంకర్ స్వామీజీతో జరిపిన సంభాషణలకు శ్రీ కె. ఆర్. సుందరం అయ్యర్, శ్రీ కె. వి నారాయణస్వామి అయ్యర్ దుబాసీలుగా ఉన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణదృక్పథం

పార్టీల పద్ధతివలన ప్రజలకు నిజమైన మేలు చేకూరడంలేదనిసర్వోదయనాయకునిఅభిప్రాయం

హైదరాబాద్, ఆగస్టు 20

అధికార వికేంద్రీకరణ పథకాన్ని అమలుపరుస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహాయ సహకారాల పాత్ర అధికతర మయ్యేట్లు పంచాయత్ సమితులు, జిల్లాపరిషత్తు, ఏర్పాటునకు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌లు పూనుకున్నందుకు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు అభినందనలు తెలిపారు కాని యీ అధికార వికేంద్రీకరణ పద్ధతి పార్లమెంట్ స్థాయిలో కూడా ప్రవేశపెట్టాలని ఆయన అభిప్రాయం వెల్లడించారు.

భారత దేశంలో ప్రజాస్వామ్యము విజయవంతంచేసుకోడంమీదనే ఆసియాలోను బహుశా ఆఫ్రికాలోను కూడా ప్రజాస్వామ్యపు భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని కూడా శ్రీ జయప్రకాశ్ అన్నారు. ఆసియాలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ పద్ధతి గాను కొత్త సాంఘిక ఆర్థిక వ్యవస్థగాను చైనాఅవతరించినతరువాత ప్రజాస్వామ్యవిధానానికి అధిక ప్రాధాన్యం లభించినదని శ్రీ జయప్రకాశ్ ప్రస్తావించారు.

అఖిలభారత పార్టీరహిత ప్రజాస్వామ్య పద్ధతి వాదుల సమావేశాన్ని నేడు ప్రారంభించారు. శ్రీజయప్రకాశ్ ప్రారంభించారు. శాసన సభల్లోను పార్లమెంటులోను పార్టీల వారీగా సీట్ల ఏర్పాటు ఉండరాదనీ అన్ని పార్టీలవారూ కలిసిమెలిసి కూర్చొని మెజార్టీ నిర్ణయం ప్రకారం నాయకుని ఎన్నుకోవాలనీ ఆ నాయకుడు తన పార్టీ దృక్కోణంతో కాక మెరిట్‌ను బట్టి సామర్థ్యాన్ని బట్టి వ్యక్తుల్ని ఏరుకొని మంత్రివర్గాల్ని నిర్మించాలనీ శ్రీ జయప్రకాశ్ తన ప్రసంగంలో సూచించారు.

శ్రీ గోపరాజు రామచంద్రరావు (గోరా) అధ్యక్షత వహించారు. శ్రీ వందేమాతరం వీరభద్రరావు స్వాగతోపన్యాసమిస్తూ పార్టీ రహిత ప్రజాస్వామ్యపద్ధతి ప్రాచీన భారతదేశంలో అమలులో ఉండేదని ప్రస్తుత పరిస్థితులలో ఆపద్ధతిని తిరిగి వాడుకలోకి తెచ్చుకోవలసిన అవసరం ఏర్పడుతున్నదని వివరించారు.

శ్రీ జయప్రకాశనారాయణ తన ప్రసంగంలో భారతదేశంలో గత 18 సంవత్సరాలుగా ప్రజాస్వామ్యం సంతృప్తికరంగా నిర్వహింపబడలేదని అభిప్రాయం వెల్లడించారు. ప్రజాస్వామ్యం పేరుతో పార్టీ నియంతృత్వం ఏర్పడుతున్నదనీ దీనివల్ల సామర్థ్యం మరుగున పడిపోవడం, అనవసరంగా శక్తి యుక్తులు వృథాకావడం సంభవిస్తున్నదని ఆయన ఆరోపించారు. పార్టీల పద్ధతి లేకుండా ప్రతివారూ దేశంకోసమే తాము పనిచేస్తున్నామంటూ చేసే ప్రకటనలు చిత్తశుద్ధిగా అమలుపరిస్తే ఆహార సమస్య, నిరుద్యోగ సమస్య, అవినీతి లంచగొండితనాల సమస్య మున్నగునవి నల్గురి సహాయ సహకారాలతో తేలికగా తొలగించి పరిష్కరించుకొనే అవకాశం ఉంటుందని శ్రీ జయప్రకాశ్ తన అభిప్రాయాన్ని ప్రకటించారు. ప్రజలకు ప్రభుత్వానికీ మధ్య పార్టీలు అడ్డుగోడలుగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. పార్టీపద్ధతిలో ఐదేళ్ళకొకసారి ఎన్నికలసమయంలోతప్ప ప్రజల అవసరం పరిపాలనలో లేకపోతున్నదన్నారు

గ్రామస్థాయిలో ఒక సమగ్ర వ్యవస్థను ఏర్పరచి అక్కడినుండి కొన్ని గ్రామాల కూటమికి, తాలూకాకు, జిల్లాకు, రాష్ట్రానికి, పిమ్మట మొత్తం దేశానికి ఆసమగ్ర వ్యవస్థాపద్ధతిని అమలు పరచడముద్వారా మన దేశములో ప్రజాస్వామ్యము విజయవంతము కాగలదని శ్రీ జయప్రకాశ్ ప్రతిపాదిస్తూ ప్రజాస్వామ్యము సంతృప్తికరముగా ఉండనంత మాత్రాన నియంతృత్వ పద్ధతి పరిష్కార మార్గమనుకోడము ప్రమాదకర ధోరణి అని వివరించారు.

అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు ప్రసంగిస్తూ పార్టీస్వామ్యము దేశంలో మితి మీరుతున్నదనీ దానివల్ల ప్రతిపక్ష శక్తి నామమాత్రావశిష్టమౌతున్నదనీ ముతాలు, కృష్ణప్పలు లేని స్వతంత్ర దృక్పథం ఏర్పడి తద్వారా సమస్యలు తుడ్డాగా వాటి ప్రాధాన్యాన్నిబట్టి తీర్మానించ బడాలనీ కోరారు. అధికారము కోసం పార్టీల తాపత్రయమువల్ల నిజమైన ప్రజావసరాలపట్ల శ్రద్ధ వెనుకబడి పోతున్నదన్నారు. ఫ్రాన్స్, పాకిస్తాన్, సిలోన్ దేశాలు కేరళ రాష్ట్రాలలోవలే అధికార అస్థిరతయాలవల్ల సుస్థిర ప్రభుత్వము లోపిస్తున్నదని శ్రీ గోరా పేర్కొన్నారు. కాబట్టి ప్రజాస్వామ్యానికి విలువ తెస్తూ నియంతృత్వాన్ని తొలగద్రోయగల పార్టీరహిత ప్రజాస్వామ్య పద్ధతి ఇప్పట్లు శరణ్యమని తీయన అన్నారు. శ్రీ కోటీ నారాయణరావు మరికొందరుకూడా ప్రసంగించారు.

మునగాల పరగణాలో కాటక పరిస్థితులు

ఎక్కడి పైర్లు అక్కడ మాడిపోతున్నవట

మునగాల, ఆగస్టు 21

గత 2 మాసాలనుండి వర్షాలు లేకపోవడంతో నల్గొండ జిల్లా హుజూర్ నగర్ తాలూకా మునగాల పరగణా ప్రజలు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు.

పెసరకు పురుగు పడి పూర్తిగా నష్టపడింది. వేరుశనగ ఈయేడు పురుగువల్ల దెబ్బతిన్నది. పోగా మిగిలింది వర్షంలేకపోవడంవల్ల మాడిపోయింది ముఖ్యమయిన ఈ రెండు మెట్టపైర్లు ఏమాత్రం ఫలించకుండా పొయ్యాయి ఇక జొన్నదుక్కులకు పదునేలేకుండా వుంది

కొందరు వరి నాటువేశారు. మరికొందరు నారుమళ్ళను పెంచి వదులుకున్నారు. చెరువులకు వచ్చిన నీరు చాలా చోట్ల ఎప్పుడోఅయిపోయింది మోటలుపారింపజేయడానికి మోటలక్రింద నాటు వేసుకున్న పైరంతటికీనీరందక కొన్ని మళ్ళు ఎండిపొయ్యాయి నారు మళ్ళు పెంచుతున్నవారు నారు ఎండిపోవడం, అదును దాటిపోవడముతో ఇబ్బంది పడుతున్నారు.

పశువులు ఒకవంక మోటలతో అవస్థపడుతూ మరోవంక ఇండ్లలో, బీళ్ళలో మేతలేక మాడుతున్నాయి

పరిస్థితులు ఇలా వుండడమువల్ల పని దొరకడం, గింజ, డబ్బు, అప్పు పుట్టడం అసాధ్యమై పోతున్నది.

ఈ కాస్తైకూడా వర్షం పడకుంటే పూర్తిగా కరువు వచ్చినట్లే అనుకోవాలి (ప్ర. వి)

అగ్నిప్రమాదములో ఇద్దరుపిల్లలమృతి

మధిర తాలూకా దాచవరము గ్రామ హరిజనవాడలో

హైదరాబాద్, ఆగస్టు 20

ఖమ్మం జిల్లా మధిర తాలూకా దాచవరం గ్రామంలోని హరిజనవాడలో 16 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి ఇద్దరుపిల్లలుచనిపోయారు; 8 గుడిసెలుదగ్ధంకావడంవల్ల రు. 600 అస్తినష్టమైంది ఇంటిలోనివారు పొలాలపై పనులకు వెళ్ళిన సందర్భములో యీ అగ్ని ప్రమాదం సంభవించింది

మాలిఫెడరేషన్ విచ్ఛిత్తి:

పశ్చిమాఫ్రికాలోని సెనెగల్ ప్రాంతం స్వాతంత్ర్య ప్రకటన

శ్రీఅశోకమెహతాకేంద్ర మంత్రిగాఉండేఅవకాశం లేని "పార్టీ స్వామ్యం"

హైదరాబాద్, ఆగస్టు 20

కేంద్ర మంత్రివర్గ సభ్యులను ఎన్నుకోడములో తమ కాంగ్రెసువారినే ఎన్నుకోవాలన్న నిర్బంధము లేకపోయినట్లయితే శ్రీ అశోక మెహతాకు కేంద్ర మంత్రి పదవికి ప్రధాని శ్రీ నెహ్రూ యిచ్చి ఉండేవారని నేడిక్కడ శ్రీ జయప్రకాశ్ అన్నారు పార్టీ పద్ధతి ప్రజాస్వామ్యమువల్ల దేశానికి పార్టీకి చెందని సమర్థులందరి సేవ లభించే అవకాశం మృగ్యమౌతున్నదనీ అందువల్ల పార్టీ రహిత ప్రజాస్వామ్య పద్ధతివట్ల ప్రజాభిప్రాయము వచ్చే ఎన్నికల్లోపల సమకూడగలదనీ శ్రీ జయప్రకాశ్ ఆశించారు

పాలైబ్యాంకు దివాలా స్థితి, ఆర్థికస్తోమతలు

లోకసభలో శ్రీ మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20

పాలైబ్యాంకు విషయంలో రిజర్వుబ్యాంకు తీసుకొన్న చర్యను నేడు లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి గట్టిగా సమర్థించారు పాలైబ్యాంకును లిక్విడేట్ చేయడానికి నిర్ణయించడంలో ఇంకా ఏమాత్రం ఆలస్యము జరిగినప్పటికి ఇప్పటికి మిగిలి ఉన్న ఆస్తినికూడా ఖాతాదార్లు ఎగబడి భుక్తం చేసుకపోయే వారేనని శ్రీ మురార్జీ అన్నారు. ఖాతాదార్లకు తక్షణమే ప్రభుత్వం యెట్టి సహాయమూ చేయజాలకపోయినప్పటికీ వారికి త్వరలో ప్రాథమిక సహాయం అందజేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

ప్రభుత్వమే ముందుకువచ్చి ఖాతాదార్లకు వారి డబ్బు వారికిచ్చివేయాలన్న సూచనను శ్రీ దేశాయి త్రోసిపుచ్చి ఒక సంస్థ మూత పడినందువల్ల దాని ప్రభావం సాధారణ పన్నులపై పడి మామూలు ప్రజలు కష్టపడడం సబబుకాదనీ దీని విషయంలో ఇలా చేస్తే ఇకఇలాంటి పరిస్థితిలోఉండే ప్రతి సంస్థకూ యీ పద్ధతి వర్తింపజేయాల్సి రాగలదనీ అన్నారు.

పాలైబ్యాంకు ఆర్థిక స్థితిని (జులై 29 నాటికి) వివరిస్తూ శ్రీ దేశాయి మొత్తం 5.6 కోట్ల అడ్వాన్సువర్తుల్లో 2.6 కోట్లు వసూలయ్యేవి కావనీ 18 లక్షలు సందేహాస్పదమైనవనీ, మరో 1.12 కోట్ల మొత్తం అంత తేలికగా వసూలుకాజాలని అడ్వాన్సులలో యిరికి ఉన్నదనీ బహుశా ఇందులో చాల భాగం తిరిగి వసూలు కాకపోవచ్చునని అన్నారు

పాలైబ్యాంకును గురించిన ఆర్థిక మంత్రి ప్రకటనపై సోమవారము సాయంత్రం, అవసరమైతే మంగళవారముకూడా లోకసభ వారు చర్చిస్తారు.

8 మంది శాస్త్రజ్ఞుల దుర్మరణం

వాషింగ్‌టన్, ఆగస్టు 20

మిర్‌నీలోని సోవియట్ అన్‌టార్కిటిక్ స్థావరంలో గంటకు 110 మైళ్ళ వేగములో వచ్చిన వాయువీవనవల్ల మంటలురేగి 8 మంది సైన్టిస్టులు మరణించారని ఇచటికి అందిన రేడియో వార్తలవల్ల తెలియుచున్నది

అందులో 6 గురు రష్యావారు, ఒక చెక్, ఒక జర్మన్ దేశస్తులుకలరు. వారు మెటాలర్గికభవనపు మంటలలో చిక్కుకున్నారు ఈ సంఘటన ఆగస్టు 13వ తేదీన జరిగినది. కాని దీనికి సంబంధించిన వార్తలేవీ మాస్కోనుండి రాలేదు

ఫెడరల్ - సూడాన్ - ప్రధాని గృహనిర్బంధం: రాజధానిఅంతటా సైనిక బందోబస్తు

డాకర్ (సెనెగల్), ఆగస్టు 20

మాజీ ఫ్రెంచి సూడాన్‌తో కలిసి మాలీ ఫెడరేషన్‌లో భాగంగా ఏర్పడిన పశ్చిమాఫ్రికా ప్రాంతం సెనెగల్ యీవేళ స్వాతంత్ర్యాన్ని ప్రకటించి, ఐక్యరాజ్యసమితి సభ్యత్వాన్నికోరింది. సెనెగల్ అంతటా విపత్కర పరిస్థితి ప్రకటింప బడింది కూడా.

సెనెగల్ దళాలుడాకర్ లోని అన్ని ప్రధాన స్థానాలనూ కావలా కాస్తున్నాయి. సూడాన్ ప్రధాని తర్రాపి మాలి ఫెడరేషన్ ప్రధానికూడా ఐన మొబిడోకేటాను సెనెగల్ సైన్యము గృహ నిర్బంధంలో ఉంచినట్లు తెలుస్తున్నది

మాలీప్రభుత్వము. మాలీ అసెంబ్లీ కావించిన ఉత్తర్వులు, శాసనాలన్నింటినీ స్వతంత్ర సెనెగల్ నేడు రద్దుపరచిందనీ మాలీ ఫెడరల్ సైన్యాధిపతిని అరెస్టుచేశాంనీకూడా తెలియవచ్చింది. రాజధానిడాకర్ ప్రశాంతంగానేఉంది, వార్తలపై సెన్సార్ షిప్ విధించబడింది.

ఎన్నో ప్రతిష్టంభనలతో కూడిన సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం 1959 ఏప్రిల్‌లో మాలీ ఫెడరేషన్‌లో సూడాన్, సెనెగల్‌లు ఏకమవుతూ నిర్ణయించుకున్నాయి. కాని సెనెగల్ చాల సంపదగలప్రాంతము, సూడాన్ ఎక్కువ రాజకీయ ప్రాబల్యము ఉన్న ప్రాంతము కావడమువల్ల యీ కలయిక ఎంతో కాలం ఉండబోదని రాజకీయ పరిశీలకులు అప్పట్లో సందేహించారు.

మాలీ అధ్యక్షపదవికి ఒక వ్యక్తిని ఎన్నుకోడానికి అనుసరించే ఎన్నికల విధానంవట్ల సెనెగల్ ప్రతినిధులకు సూడాన్ ప్రతినిధులకు మధ్య తీవ్ర అభిప్రాయభేదాలు పొడచూపిన కారణముగా సెనెగల్ స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తూ కావించిన నిర్ణయాన్ని ఈ ఉదయం 4 గంటలకు జరిగిన ప్రత్యేక సెనెగల్ శాసనసభలో ఆమోదించడం జరిగింది

గతరాత్రిమాలిమంత్రివర్గం ప్రధాని కీటా అధ్యక్షతన సమావేశమైనప్పుడు సెనెగల్ ప్రధాని మమదావుడియాను ఫెడరేషన్ రక్షణ మంత్రిత్వం నుండి తొలగించడంతో డియా స్వయంగా ఆపదవిని కీటా తానే తీసుకొని విపత్కర పరిస్థితి ప్రకటించాడు.

మాలీ ఫెడరేషన్ నిర్మాతల్లో ఒకడుగా పరిగణించబడుతూ 1943-59లో ఫ్రెంచి జాతీయ అసెంబ్లీలో సెనెగల్ ప్రతినిధిగా ఉండి ఇప్పుడు మాలీ అధ్యక్షతకు సెనెగల్ అభ్యర్థి గావించిన లియోపాల్డు సెంగారన్ ఒక ప్రకటన చేస్తూ సెనెగల్ ప్రజలపైకీటా సైనిక విప్లవం నడిపేందుకు కుట్రచేశాడన్నాడు.

సెనెగల్ జనాభా 2269000, వైశాల్యం 76100 చదరపు మైళ్ళు; సూడాన్ జనాభా 8700000, వైశాల్యం 464900 చదరపు మైళ్ళు

లడఖ్‌లో అభివృద్ధి పథకాలు

60-61లో 56లక్షల ఖర్చుకు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 20

లడఖ్‌లో వివిధ అభివృద్ధి పథకాలపై 1960-61 వ సంవత్సరములో రూ. 56.255 లక్షల సొమ్ము ఖర్చు పెట్టాలని తలపెట్టారు.

అందులో యించుమించు 70 శాతం రోడ్లూ, వంతెనలపైనా, రూ 5లక్షలు విద్యుత్ పథకాలపైన, రూ. 8 లక్షలు కొత్తడిస్పెన్సరీల, ఆసుపత్రుల నిర్మాణముపైనా, లేలో నీటి సరఫరా పథకముపైనా ఖర్చు పెడతారు.

ఈవారాల లోక్‌సభలో శ్రీ పహాడియా అడిగిన ప్రశ్నకు సమాధానముగా దేశీయాంగమంత్రి, శ్రీగోవింద వల్లభ్‌పంత్ సభకు సమర్పించిన ప్రకటనలో ఈ విషయాలున్నాయి.

ఖమ్మం జిల్లాలో పలు గ్రామాలనుండి కమ్యూనిస్టులరాజీనామాలు

ఖమ్మం, ఆగస్టు 20

ఖమ్మం జిల్లాకు చెందిన ఈ క్రింది తాలూకాల కమ్యూనిస్టులు తమ పార్టీకి రాజీనామా చేశారు. కమ్యూనిస్టుల దేశీయ విధానంపట్ల, ఆచరణ సిద్ధాంతాలపట్ల కలిగిన నిరుత్సాహం మూలంగానే తాము రాజీనామానిస్తున్నట్లు తమ రాజీనామా లేఖలలో ప్రకటిస్తూ కాంగ్రెస్ సభ్యత్వం యిప్పించవలసినదిగా ఆయా మండల కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను కోరారు.

ఖమ్మం తాలూకా:- శ్రీ తిరుపతి వెంకటరామయ్య మత్కెల్లి, చిరుమర్రి శ్రీయుతులు అనుమోల వెంకటేశ్వర్లు సామినేనికృష్ణయ్య, సామినేని వెంకటేశ్వరరావు, సామాల రామయ్య, సామినేనిసీతారామయ్య ఇంకాముగ్గురు కమ్యూనిస్టులు లక్ష్మీపురం: శ్రీయుతులు శివంగుల పాపయ్య, మల్లెమడుగు లచ్చయ్య, చెరుకుపల్లి నారయ్య. చినమండవ, శ్రీయుతులు కెట్టిపల్లిసీతారామయ్య, దమ్మాలపాటి నారాయణ, చింతాశేషిరెడ్డి. మధిర తాలూకా:- దెందుకూరు: శ్రీపైడిపల్లి భీతమయ్య, శ్రీ జమ్ముల వెంకటేశ్వరరావు. ఇల్లూరు: శ్రీ రామాబసవయ్య. కొండగూడెం: జరిపోతుల పుల్లయ్య, కేతినేని వెంకటప్పయ్య, గంట రామకోటయ్య. ఇల్లెందు తాలూకా:-సీతారామపురం: శ్రీ యుతులు ఉన్నం నరసయ్య, ఉన్నంబాసయ్య. వాగండ్ల జగ్గయ్య, కొమిరినేని రాఘవయ్య, సుడిగాలి వీరయ్య, సుడిగాలి వెంకయ్య. సుడిగాలి నారాయణ. సుడిగాలిఅచ్చయ్య సుడిగాలిచంద్రయ్య, మెట్టుబక్కయ్య, వాగండ్ల రంగయ్య

డా॥ ఎం. చెన్నారెడ్డి (ఎం

మేనేజ్మెంటు అకౌంటింగుపై చర్చాగోష్ఠి

శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 20

కంపెనీ చట్ట నిర్వహణశాఖ ఆధ్వర్యాన మేనేజిమెంటు అకౌంటింగు, మేనేజిమెంటునుగురించి నిన్న ఇక్కడ చర్చాగోష్ఠి ప్రారంభమయింది. ఈ గోష్ఠి 3 రోజులపాటు జరుగుతుంది. ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ చర్చాగోష్ఠిని ప్రారంభించారు.

ప్రధానమంత్రికి స్వాగత మిస్తూ వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి ఈవిధమైన చర్చాగోష్ఠులు మేనేజిమెంటు అకౌంటింగుమ గురించిన పరిజ్ఞానాన్ని వ్యాప్తం చేయడంలోను, ఈఆధునిక విధానాన్ని మేనేజిమెంట్లు అవలంబించేటట్టుచూడడం లోను తోడ్పడగలవని ఆశిస్తున్నామన్నారు. గరిష్ఠఉత్పత్తిని కనిష్ఠవ్యయముతో సాధించడానికి మేనేజిమెంటు అకౌంటింగు తోడ్పడుతుందన్నారు.

దేశంలో అమలులోఉన్న అకౌంటింగు పద్ధతులను గురించి అవసరమయిన సమాచారాన్ని సేకరించడానికి ఒక సలహాసంఘాన్ని ప్రభుత్వం ఇటీవల నెలకొల్పిందనీ, మేనేజిమెంటు అకౌంటింగు అంటే ఏమిటో విశదముగా వివరించాలని యీసంఘంకోరినందున ఇప్పుడుచర్చాగోష్ఠినిపర్పాటు చేయడం జరిగిందనీ, ఈ గోష్ఠిలో పబ్లిక్ ప్రయివేటురంగాలలోనిప్రధాన సంస్థలన్నీ పాల్గొంటున్నాయనీ శ్రీ శాస్త్రి అన్నారు.

కాస్టు అకౌంటెన్సీని గురించి దేశములో ఇంకా వైముఖ్యం తొలగకపోవడం శోచనీయం అన్నారు. కాస్టు అకౌంటెంట్ల వృత్తిని గురిస్తూ ప్రభుత్వము ఇటీవల ఒక కొత్త శాసనము చేసిందనీ కలకత్తాలో కాస్టు అకౌంటెంట్లసంస్థ సంతృప్తికరంగా పని చేస్తున్నదనీ ఇతరస్థలాలలో కూడా దానిశాఖలు ఏర్పడతాయనీ అన్నారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పథకాలకు ప్రాధాన్యం

తృతీయ ప్రణాళికలో ఇవ్వాలని ఎం. పి. ల అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 20

కేంద్ర ఇరిగేషన్ విద్యుత్తు మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం అధ్యక్షతన ఇక్కడజరిగినపార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశములో పార్లమెంటు సభ్యులు తృతీయప్రణాళికాకాలంలో ఇరిగేషను విద్యుత్తు ప్రాజెక్టులకోసం ఇప్పుడు నిర్ణయించిన దానికంటే అధికంగా డబ్బు వెచ్చించాలని గట్టిగా విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఇరిగేషను, విద్యుత్తు శాఖ ఉపమంత్రి శ్రీ జె. ఎల్. హాతీ, వివిధ రాష్ట్రాలకుచెందిన పార్లమెంటు సభ్యులు, ఇరిగేషను విద్యుత్తుశాఖకు చెందిన సీనియర్ ఆఫీసర్లు, కేంద్ర జలవిద్యుత్తు కమిషను, ప్లానింగు కమిషను శాఖలకు ప్రతినిధులు మొదలయిన వారు సమావేశానికి హాజరయినారు.

తృతీయ ప్రణాళికా కాలంలో భారీ మధ్యతరహా ఇరిగేషను ప్రాజెక్టులకోసం, రు. 570 కోట్లు వెచ్చించాలని సంకల్పించబడిందనీ, అణుశక్తి అభివృద్ధికి ప్రత్యేకించినది. 54కోట్లతో సహా విద్యుత్తు ప్రాజెక్టులకోసం రు. 9 వందలకోట్లు వెచ్చించాలనిసంకల్పించబడిందనీ మంత్రి తెలియజేశారు.

ఇరిగేషను విద్యుత్తుప్రాజెక్టులక్రింద వెచ్చించదలచిన మొత్తాలను పెంచాలన్న సంఘం అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తాను తెలియజేయగలనని ఆయన పార్లమెంటు సభ్యులకు హామీ ఇచ్చారు.

బీహారులో గండక్ ప్రాజెక్టు ప్రగతిని గురించిన సమీక్ష, చర్చనీయాంశాలలో ఒకటి. ఈ గండక ప్రాజెక్టు గురించి ఇండియా నేపాల్ల మధ్య 1959 డిసెంబర్ లో ఒప్పందంజరిగింది.

గండక్ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాన్ని వేగంగా పొందుపుసాగించే నిమిత్తం, గండక కంట్రోలు బోర్డును యేర్పాటుచేయాలని సంకల్పించబడింది కాల్వలకు సంబంధించిన సమగ్రమయిన సర్వేలు జరుగుతున్నాయనీ, వచ్చే శీతాకాలంలో కాల్వల త్రవ్వకంపని ప్రారంభం అవుతుందనీ, సమావేశంలో వెల్లడించబడింది. ఒరిస్సాలోని ఇరిగేషను, వరద నివారణ, విద్యుత్తు ప్రాజెక్టుల ప్రగతిని గురించి కూడా చర్చజరిగింది.

ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇటీవల ఒడంబడిక కుదుర్చుకున్న వంశధార ప్రాజెక్టు, తాల్చేర్ వద్ద నిర్మించదలచిన ధర్మల్ పవరుస్టేషను, మొదలయిన ప్రాజెక్టులగురించి కూడా ప్రస్తావించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు, పశ్చిమ బెంగాల్ లో తలపెట్టిన కంసాబతి ప్రాజెక్టు, ఖుంగార్ కమిటీ, పశ్చిమబెంగాల్ విచారణ సంఘం, ఒరిస్సా వరద నివారణ సంఘం తొలి నివేదికలు మొదలయిన అనేక విషయాలను గురించి కూడా, సభ్యులకు తాజా సమాచారం అందజేయబడింది

శార్వరి సం॥ శ్రావణ బ॥ చతుర్దశి
వ 1-9 ఆ॥శేష రా 3-5
వ వ 2-47 మొ: 4-32వరకు
(శాలివాహన శకము: 31-5-1882)
1960 ఆగస్టు 21 ఆదివారము

శార్వరి సం॥ శ్రావణ బ॥ అమావాస్య
వ 2-45 మఖ తె 5-5
సా వ 4-5 మొ; 5-49 వరకు
(శాలివాహన శకము: 31-5-1882)
1960 ఆగస్టు 22 సోమవారము

"వినుకర్షకులును వణిజులు ననఘా గోరక్షకులు ధరాధీశునకున్ ధన మొడఁగూడెడు చోటుల కనేక విధములకు నెల్ల నాద్యస్థలముల్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 21

ఆదివారము

రిజర్వు బ్యాంకు నివేదిక

ప్రతి సంవత్సరము మన దేశ ఆర్థిక పరిస్థితిని సమీక్షించుచు, రిజర్వుబ్యాంకు ఒక నివేదికను ప్రకటించుట సాంప్రదాయముగా నున్నది. ఈ సాంప్రదాయము ప్రకారము యీ సంవత్సరము అనగా 1959 - 60 సంవత్సరము మన దేశ ద్రవ్య మరియు ఆర్థికపరిస్థితిని సమీక్షించుచు రిజర్వుబ్యాంకు సమర్పించిన నివేదిక వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. రెండవ పంచవర్ష ప్రణాళికలోని నాలుగవ సంవత్సరమైన 1959-60 సంవత్సరానికి ప్రత్యేక ప్రాధాన్యము గలదు. ఒక సంవత్సరము మిగిలియుండగా, యీ రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రభావ ఫలితములను యీ నివేదికలో పరిశీలించవచ్చును. ఈ సంవత్సరము అనగా 1959 - 60 సంవత్సరమున అభివృద్ధితోపాటు కొన్ని ప్రతిబంధకాలుగూడ గోచరించినవని యీ నివేదిక వెల్లడిజేయుచున్నది.

పారిశ్రామిక రంగములో యీ సంవత్సరము కొంత అభివృద్ధి జరిగినదనియు, ఆ అభివృద్ధి గమనించదగియున్నదనియు, యీ నివేదిక వెల్లడిజేయుచున్నది. ఇది సంతోషకరమైన సంగతి. ఇంతకు ముందు సంవత్సరాలలో పారిశ్రామిక రంగమున తగిన అభివృద్ధి జరుగలేదని చెప్పబడుచుండెను. అందుకు విరుద్ధముగా, యీసారి కొంత అభివృద్ధిజరిగినట్లు తెలుసుకొనుట ప్రజలకు సంతోషమును, సంతృప్తిని కలిగించుచున్నది. ఈ అభివృద్ధి ప్రగతి, యికముందు సంవత్సరాలలో సక్రమముగా పెరిగిల్లగలదని ఆశించుచున్నాము. ఈ అభివృద్ధికి కారణాలుగూడ యిందులో వివరించబడినవి. పరదేశాల నుండి చేసికొనబడుచుండిన దిగుమతుల తగ్గింపు, విదేశాలనుండి వచ్చిన ఆర్థికసహకారము, ఎగుమతులలో జరిగిన కొద్దిపాటి అభివృద్ధి పారిశ్రామిక రంగములో సత్ఫలితాలను కలుగజేసినట్లు యీ నివేదికలో తెలియజేయబడినది. ఈ వివరాలను పరిశీలించినప్పుడు, పారిశ్రామికముగా మన దేశ భవిష్యత్తు ఆశాజనకముగా నున్నట్లు వెల్లడియగుచున్నది. అంతేకాదు, యీసంవత్సరము పెట్టుబడిగూడ తగినంతగా పెరిగినట్లు యీనివేదికలో తెలియజేయబడిన సత్యము గమనించదగియున్నది.

ఒకవైపు యీ విధముగా పారిశ్రామిక అభివృద్ధికి సంతోషము కలుగుచుండగా, మరొకవైపున వ్యవసాయ రంగములో ఉత్పత్తి తగ్గినట్లు యీ నివేదిక వలన తెలుసుకొనుటకు మిక్కిలి విచారము కలుగుచున్నది. పారిశ్రామికాభివృద్ధికి అనుగుణముగా వ్యవసాయ రంగములో అభివృద్ధి జరిగినప్పుడే మనదేశము సౌభాగ్యవంతము కాగలదు. నిజానికి, మనదేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే ప్రధాన ప్రాతిపదిక. అందుచేత వ్యవసాయ రంగములో అభివృద్ధికి మనప్రణాళికలయందు అగ్రస్థానము నీయవలసి యుండును. 1959 - 60 సంవత్సరమున వ్యాపారపు పంటలలో అనగా నూనెగింజలు, పత్తి, నార ఉత్పత్తులలో ప్రశంసనీయమైనతగ్గుదలజరిగినదనియు, ఆహారధాన్యాల ఉత్పత్తిలో కూడ కొంత తగ్గుదల జరిగినదనియు యీనివేదికలో వెల్లడిచేయబడిన సంగతి ప్రత్యేకముగా గమనించ దగియున్నది. ఈతగ్గుదల ప్రభావము మన ఆర్థిక పరిస్థితిమీద స్పష్టముగా కనుపించినది. ఎందుకనగా, రెండుపంటలు చక్కగా పండినవని చెప్పబడిన సప్పటికిని దేశములో వస్తువుల ధరలు స్పష్టముగా పెరిగిపోయినవి. ఈ పెరుగుదల కొన్ని యిబ్బందులకు, సమస్యలకు కారణ భూతమైనది. వీనిలో హెచ్చు వేతనాల కోరిక ముఖ్యమైనది. ప్రభుత్వము మరియు ప్రైవేటు సంస్థలు యీ హెచ్చు వేతనాల కోరికలను అంగీకరించి అమలుచేయుట జరిగినది.

గడచిన సంవత్సరములో మన ఆర్థిక రంగమున ద్రవ్యోల్బణ ప్రభావము కనుపించినదని యీనివేదికలో వెల్లడి చేయబడినది. ఈ ద్రవ్యోల్బణమును అరికట్టవలసిన ఆవశ్యకత గూడ యిందులో ఉద్ఘాటించబడినది. ఇంతకు పూర్వము రిజర్వుబ్యాంకు గవర్నర్ గారు చేసిన రెండు మూడు ప్రసంగాలలో ద్రవ్యోల్బణ సమస్యను గూర్చి ప్రత్యేకముగా హెచ్చించియున్నారు. అందుచేత ప్రభుత్వము, యీ హెచ్చరికను సకాలములో గమనించి తగు చర్యలు తీసికొనగలదని ఆశించుచున్నాము. ఇందుకొరకు యీ నివేదికలో కొన్ని సూచనలుగూడ చేయబడినవి. ద్రవ్యోల్బణమును విజృంభింపజేయనట్టి ఆర్థిక సాధనముల ననుఅన్వేషించి, వినియోగించుకోవలెనని యీనివేదికలో ఉద్ఘాటించబడినది. ప్రభుత్వ రంగములోను, ప్రైవేటు రంగములోను పొదుపు విధానాలు గట్టిగా పాటించబడవలెనని యీ నివేదికలో సూచింపబడినది. స్థిరత్వముతోకూడిన ఆర్థిక వికాస సాధనకొరకు అనుగుణమైన క్రమశిక్షణను పాటించవలసి యుండునని యిందులో గట్టిగా చెప్పబడినది. రిజర్వు బ్యాంకు వంటి బాధ్యతగల సంస్థలు జేసిన సూచనలకు తగు ప్రాధాన్యము నీయవలసియుండునను సత్యము నిర్వివాదాస్పదమైనది. అందుచేత భారత ప్రభుత్వము యీ సూచనలను జాగ్రత్తగా పరిశీలించి, తగు చర్యలు తీసికొనగలదని విశ్వసించుచున్నాము.

* బాతాఖానీ *

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అన్నాడు దాశరథి. కోటిమంది రత్నాలవంటి తెలుగువారి సమూహాన్ని కవితా సాహిత్యం సంస్కృత పాండిత్యం గూడుకట్టుకొని ఉన్న సీమలో (సరస్వతీదేవి) వీణగా పోల్చడం చాలా రక్తికెక్కిన తీరు.

అలాగే ఇప్పటి మహారాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టరు (మునుపు హైద్రాబాద్ ప్రభుత్వ సమాచార శాఖ డైరెక్టరుగా పనిచేశారు) శ్రీ వినోద్ యు రావు ఒకవ్యాసంలో తెలంగాణాన్ని "ది ల్యాండ్ విత్ రౌండ్ లేక్స్" అన్నాడు. ఈ ప్రయోగం తెలంగాణ వ్యవసాయ సంప్రదాయానికి మూలదర్శకంగా కనిపిస్తుంది.

చారిత్రక శిల్పవైభవాన్ని తేటతెల్లం చేసేందుకు తెలంగాణంలో యీనాటికి ఉన్నదికదా, వెయ్యి స్తంభాల గుడి.

ఇక్కడ కోటి, వెయ్యి పదాలు బాహుళ్యానికి చిహ్నాలు. తెలంగాణలో కోటిమంది ప్రజలుండడం, అదిసహస్రపరస్పీమ కావడం ("వెయ్యి చెరువుల నాడు") తెలంగాణ కవితా చారిత్రక విశేషాన్ని తెలియజేయడంకన్న యీ నాడు తెలంగాణ వెనుకబడినతనాన్ని బయటపెడుతున్నది.

చూడండి! వెయ్యి చెరువులున్నాయంటే, కోటిమంది ప్రజలకూ యివే జలాధారాలు కదా; అలాగే ఇవే భూమ్యాధారాలు! తెలంగాణప్రజలు, రైతులు తమ జీవితాల్ని ముఖ్యంగా చెరువుల మీద ఆధారపడి నడుపుతున్నారు. అంటే తెలంగాణ వ్యావసాయిక సంప్రదాయం వర్షాధార పద్ధతిది అన్నమాట. మరోమాటగా చెప్పకోవాలంటే తెలంగాణ ఆర్థిక స్థాయి వార్షుకాభ్రానుసారి అనాల్సిందే.

లెక్కకట్టి చూస్తే, తెలంగాణలో ప్రతి వెయ్యిమంది ఒక చెరువుమీద ఆధారపడి బ్రతుకుతున్నారు. బ్రతుకులు వెళ్లదీసుకోడానికైనా, బ్రతుకులు వెళ్లదీయకోడానికైనా తెలంగాణ ప్రజలు చెరువులమీదే ఆధారపడాలి.

అలాంటి వెయ్యి చెరువుల నాడులో యీ యేడాది ఋతుద్వయం ఏర్పడింది (తిథిద్వయం లాగా). ఒక్కరోజునే రెండు తిథులు కలిసి వచ్చి పడ్డట్టు ఒక్క కాలంలోనే రెండు ఋతువులు కలిసి వచ్చాయి. ఈ యేడాది వేసవికాలం, వర్షాకాలం మమేకమై వ్యవహరించడంవలన వేసవికాలంలోకొన్ని తీవ్రవర్షాలు వర్షాకాలంలో కొన్ని తీవ్రపు టెండలు సంభవిస్తున్నాయి. తెలంగాణలో యీ యేడాది వర్షాకాలం మాయమైంది; లేకపోతే వర్షాకాలం మీద వేసవికాలం దురాక్రమణ జరిపిందేమో! (ఇది దురాక్రమణల యుగం కదా.)

అప్పుడప్పుడు మబ్బులు పట్టాయి, అయితే అవి వార్షుకాభ్రాలు మాత్రం కావు. ఎక్కడో బొంబాయిలో కురిసే వర్షాలకో, అమ్మదాబాదులో కురిసిన వానలకో, బంగాళాఖాతములో వాయుగుండానికో, జపాను తుఫానుకో, అగ్రరాజ్యాల అణ్వస్త్రప్రయోగాన్ని నామానికో ప్రభావితమైన ఆకాశ పరిణామం మాత్రమే అని నా కనిపిస్తున్నది మబ్బుపట్టిన నాడైనా నేలతల్లి పులకించేట్లు ఒల్లు కురిస్తేనా? ఒకవేళ పొరబాటున నాల్గు చినుకులు పడ్డప్పటికీ అవి హైద్రాబాద్ సిమెంటు రోడ్లను తడపడానికైనా చాలవు

ఇలా అనావృష్టితో ప్రకృతి యీసారి తెలంగాణంమీద శీతకన్ను వేసింది. పొలాల్లో పైర్లు ఎండిపోతున్నాయని రైతులఖేతి, పశుగ్రాసం కరవైపోయి జీవాలు అలమటిస్తున్నాయని ఆర్తి, చెరువు లెండిపోయి చివరకుమంచినీటికరువుకూడా ఏర్పడుతుందేమోనన్న సార్వజనిక సందేహం ఇప్పుడు వెయ్యి చెరువులనాడులో ప్రబలమౌతున్నాయి. తెలంగాణలో ఒక్క చెరువెండిపరంటే వెయ్యిమంది జీవితాలు రోళింపాయన్న మాట. ఈ మధ్య వెలువడిన ఒక పత్రికా వార్త ప్రకారం దసరా పండుగ నాటికి హైద్రాబాద్-సికింద్రాబాద్ ప్రజలు గ్రుక్కెడు మంచినీళ్ళకైనా నోచుకోని పరిస్థితి వస్తుందేమో అని అనుకుంటున్నారు. (శాంతమ్ పాపమ్)

ఇటు తెలంగాణంతోపాటు అటు కాటక సీమ (రాయలసీమకు మరోపేరు!)కూడా ఇలాంటి ఉపద్రవ స్థితిలోనే ఉందని వినిపిస్తున్నది. అంటే యీ యేడాది వర్షాధార పంటలన్నీ దెబ్బతిటున్నాయన్నమాటే. మొత్తం ఆంధ్రప్రదేశ్ లో సగం ప్రాంతం కాటక ప్రాంతమై పోతున్నది. (అయినా మనకేం భయంలేదు, అమెరికా పుణ్యమా అని యిటీవలి ఒప్పందం ద్వారా మన దేశానికి వచ్చే గోధుమలు, బియ్యమూ ఉన్నాయి లెండి రిజర్వుస్టాకు ఇన్నది, పైగా దేశం మొత్తం మీద ఖారీఫ్ పంట బాగానే పండుతుందని ప్రచారం చేస్తున్నారు-మన కేంద్రాహారామాత్యులు. నిజమైనా, కాదబోయినా చేయగలిగిందేమిటి "తథాస్తు" అరడంకన్న)

"గాదెక్రింద పందికొక్కు" అని ఒక సామెతఉంది ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారానికి దక్షిణాహార మండలమే ఒక బలిసిన పందికొక్కువంటి దనుకుంటుంటే యీ ప్రకృతి వైపరీత్యంకూడా మరోపందికొక్కులాగా తయారైంది ఇంక యీ గాదెలో ఏ ధాన్యం నిలువగలదు?

ఇంకో విషయం- మన ప్రభుత్వాలు ప్రణాళికా సప్తాహాలు జరుపుతాయేగాని విరాట్పర్వ సప్తాహాన్ని ప్రోత్సహించవు. (పంచాయతీసమితుల ద్వారా వర్షాభావ కాలంలో విరాట్పర్వ పురాణ సప్తాహాలు జరిపించినా కొంత మానసిక తృప్తిఉంటుందేమో, దానివల్ల వర్షం కురిస్తుందోలేదో దైవశక్తికొక పరీక్ష పెట్టినట్లు అవుతుంది)!

ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం మాత్రం ఏమిచేస్తుంది? ప్రకృతి వైపరీత్యానికి మంత్రులేమి చేయగలరు? (కృత్రిమ మేఘాల్ని కల్పించి వర్షాభావ ప్రాంతాల మీదికి తోలండని అమెరికా, రష్యాలతో ఒప్పందం కుదుర్చుకోవచ్చునేమో కదా!) పోనీ రైతాంగానికి వ్యవసాయ పథకాలక్రింద తలపెట్టే సహాయమంతా సదుపాయాలన్నీ తప్పుదార్లు తొక్కకుండాదివారాత్రాలు జాగ్రత్త పహారా వచ్చుగదా! మైనర్ ఇరిగేషన్ ఇరవుల్ని సార్థకమయినంతగా ఉపయోగకరంగా మమ్మతులకు పూనుకోవచ్చుగదా! కాటకశాలంలో వ్యవసాయ,నీటిపారుదలశాఖల్లో ఏమాత్రం అవినీతి కనిపించినా తమార్హ్యంకాదని మంత్రులు జాగ్రత్తవహించాలి.

ఇకపోతే రైతులు చేయవలసిన పనులూ వున్నాయి. మాటమాట్లాడితే కిస్తుమాఫీ దరఖాస్తులు పెడ్తారు; పైగా తక్కావీ బిలుబాలు అభ్యర్థిస్తారు. బాగానేఉంది. కాని వాటిని తీర్చడానికి మాత్రం శ్రద్ధవహించరు. ఈ అలసత రైతులలోంచి దూరము కావాలి అంటేకాదు, (1) తుంగభద్ర నీరు పూర్తిగా వినియోగించుకోడానికి రైతులు ఆయత్తం కావాలి. (2) నాగార్జునసాగర్ ప్రాజెక్టునుటార్జెట్ తేదీకన్న ముందుగా పూర్తిచేయించేందుకు ప్రభుత్వాన్ని చర్యలుతీసుకోవాలని కోరాలి (3) పోచంపాడు ప్రాజెక్టును తక్షణమే చేపట్టాలని ఆందోళన కొనసాగించాలి.

అప్పుడు యీ వెయ్యి చెరువుల నాడులో వెయ్యి స్తంభాల గుడిలో కోటిరత్నాల వీణ "సస్యశ్యామల వర్ణం" మీటుతుంది.

అవసరమైతే ఏర్ కండిషన్డుతో గోదాముల నిర్మాణం

50 లక్షల టన్నుల ధాన్యానికి ఏర్పాట్లుచేయవలసి ఉన్నదని శ్రీ ఎస్.కె. పాటిల్

కోయంబత్తూర్, ఆగస్టు 20

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ కోయంబత్తూరు వేర్ హౌసుకు ప్రారంభోత్సవంచేస్తూ యిటీవల అమెరికా-భారత ఆహార ఒప్పందం వలన 50 లక్షల టన్నుల ధాన్యాన్ని శాస్త్రీయముగా పరిరక్షించడానికి స్టోరేజి గోదాముల్ని నిర్మించే బాధ్యత యీ దేశంపై పడిందని అన్నారు.

ఎలుకలు, చెదలు చేరకుండా ఆ గోదాముల్ని నిర్మించాలన్నారు. సాధ్యమయితే ఎయిర్ కండిషన్డు చేయాలని అన్నారు.

భారత రైతు దేశ ఆర్థికాభ్యున్నతికి కృషిచేయాలని ఆయన అమరావతి సహకార చక్కెర మిల్స్‌కు ప్రారంభోత్సవము చేస్తూ అన్నారు. రైతులు వారి కాళ్ళపై వారు నిలబడాలి.

ఇంజక్షను శిక్షణ కోర్సు

సికింద్రాబాద్, ఆగస్టు 20

డా॥ డి. హనుమంతరావు యిలా వ్రాస్తున్నారు:

"నూతన పద్ధతులతో సెప్టెంబరు నెలనుండి ఆయుర్వేద ఇంజక్షను శిక్షణ కేంద్రం వారిచే శిక్షణ తరగతులు ప్రారంభింపబడును.

గ్రామ వైద్యులు తగిన అనుభవముతో గూడిన విజ్ఞానము పొందుటకు వీలగురీతిన, అనుభవజ్ఞులగు వారిచేత పాఠ్య ప్రణాళికను తయారుచేయించి నోట్సు వ్రాసుకొనుటకు వీలగునట్లుగా ఆంధ్రభాషలో పాఠములు బోధింపబడును. కోర్సు పూర్తికాగానే పరీక్షలు జరిపి ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికేటు యివ్వబడును. ఈ శిక్షణ పొందదలచినవారలు సెప్టెంబరు 5 వ తేదీలోగా మహంకాళి వీధిలోని కేంద్రానికి 25 నయాపైసల పోస్టు కార్డులు పంపి వివరములు తెలుసుకొనవచ్చును."

ప్రభుత్వ కార్మిక భీమా పథకం

ఆదోని, కాకినాడలకు విస్తరింపు

హైద్రాబాద్, ఆగస్టు 20

ఈనెల 15 వ తేదీనుండి ప్రభుత్వ భీమాపథకం కర్నూలుజిల్లాలోని ఆదోనికి తూర్పు గోదావరి జిల్లా కాకినాడలకు విస్తరింప చేయబడింది.

ఈపథకం క్రింద ఆదోనిలో రెండు, కాకినాడలో ఒకటి. డిస్పెన్సరీలు తెరువబడినవి దీనితో ద్వితీయ ప్రణాళికా కాలానికి యేర్పరచిన లక్ష్యము పూర్తి అయినది.

ఆదోని, కాకినాడలకు ఈపథకాన్ని విస్తరింప చేయుటవలన భీమా చేసిన 60 వేల మంది, వారి కుటుంబాలకు చెందిన 2 లక్షల 40 వేలమందికి అనగా ఆంధ్రప్రదేశ్ లోని జనాభాలో 8 శాతము ప్రజలకు లాభం చేకూరుతున్నది

కార్మికులు జబ్బుపడుట వలన, పనిలో ఉండగా గాయపడుటవలన లేదా చనిపోవుటవలన ఉత్పన్నమయ్యే అనర్థాలనుండి వారికి వైద్యసహాయంచేతగాని, ఆర్థిక సహాయం చేతగాని మేలు చేకూర్చుటకు ఈపథకం ఉద్దేశించబడినది.

తృతీయ ప్రణాళిక ముసాయిదాలో ఈ పథకానికిగాను రు 59 లక్షలు యేర్పాటు చేయబడినవి. ఈ పథకం క్రింద ఆస్పత్రి భవనాలను, మెడికల్ అధికారులకు క్వార్టర్‌లను కట్టుటకు ప్రత్యేకించబడిన రు. 60 లక్షలుపోను, పై మొత్తం అదనముగా యేర్పాటు చేయబడినది.

మెట్రిక్ తూకాలు, కొలతలూ

దేశమంతటా ఒకే విధంగా అమలు

హైద్రాబాద్, ఆగస్టు 20

హైనాన్స్ చట్టంలోని 18 (3)ని నిబంధనను తొలగించడంవల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితిని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని కేంద్ర రెవెన్యూ బోర్డు సీనియర్ సభ్యుడు శ్రీ వి. వి. చారి నేడు ఇచ్చట తెలిపారు.

ప్రత్యేక వాటాదార్లకు ఆదాయపు పన్ను తగ్గించుటకు ఈ నిబంధన ఉద్దేశింపబడినది ఈ యేడాది యీ ప్రతిపాదన తొలగింపబడిన తర్వాత కంపెనీలకు ప్రత్యేక వాటాదార్ల డివిడెండ్ల నుండి పన్నును తగ్గించుటకుగాని గ్రాసింగ్ అప్ చేయుటకుగాని స్వేచ్ఛ యుండును.

నిన్న అపరాహ్నము తేనీటి విందు సందర్భములో ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలిసభ్యులు వేసిన ప్రశ్నలకుసమాధానమిస్తూఆయన పైవిధంగా తెలిపారు

మెట్రిక్ పద్ధతి తూకాలను, కొలతలను దేశమంతటా ఒకే విధంగా అమలు పరచుటకు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని గూడ ఆయన తెలిపారు. ఆదాయపుపన్ను కేసులు నిర్ణీత కాలంకంటే ముందుగనే పరిష్కరింపబడాలని మండలి అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. భండారి కోరాడు. అప్‌లేట్ కోర్టు రూలింగ్ కారణంగా ఆదాయపుపన్ను కేసులు తిరిగి ప్రారంభింపబడిన చాలా యిబ్బంది కలుగుచున్నారు. అటువంటి కేసులు చాలా తక్కువ వున్నాయని యెవరికిగాని ఇబ్బంది కలిగించుట ప్రభుత్వ ఉద్దేశంకాదని శ్రీ చారి సమాధానమిచ్చారు.

హైద్రాబాదు జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీకి ప్రధానకార్యదర్శిగా శ్రీ కె. లక్ష్మీకాంతరెడ్డి, కార్యదర్శులుగా ఎం. రామచంద్రరావు, పి. నరసింహారెడ్డి, ప్రతిభేష్ యువజన కాంగ్రెసు డెలిగేట్‌గా శ్రీ కె. రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

పాఠశాలలలో విజ్ఞాన ప్రచారం

రాజ్యసభలో విద్యామంత్రి శ్రీమాలి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20

కళాశాలల్లలో శాస్త్రబోధనను సుకరంచేసి, మరింత ఆకర్షణీయం చేయడంకోసం యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను అనేక చర్యలు తీసుకొన్నది. ఉపన్యాసాలద్వారానూ, ప్రామాణికమైన పాఠ్య పుస్తకాలను కాకగా ప్రచురింపచేసే పథకం ద్వారానూ విజ్ఞాన ప్రచారాన్ని మరింతగా సుకరము చేయడానికి విస్తరణ కార్యక్రమాలు కొన్ని నిర్వహించబడ్డాయి.

కేంద్ర విద్యామంత్రి డాక్టరు కె. ఎల్. శ్రీమాలి రాజ్యసభలో మొన్న శ్రీ ఎమ్. పి. భార్గవ ప్రశ్నకు లిఖితముగా జవాబిస్తూ యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను కళాశాలలో విజ్ఞాన ప్రచారానికి తీసుకొన్న చర్యలను వివరించారు.

కమిషను తీసుకొన్న మరికొన్ని చర్యలు ఇవి:- విద్యార్థి వేతనాలు, ఫెలోషిప్పులు ఏర్పాటు చేయడం; వేసవి పాఠశాలలు, చర్చాగోష్ఠులు, పునశ్చరణ తరగతులు ఏర్పాటు చేయడము, దేశంలోని ఇతర కేంద్రాలను సందర్శించడానికి వైజ్ఞానిక సిబ్బందికి ప్రయాణపు గ్రాంట్లు మంజూరు చేయడము, ప్రముఖ వైజ్ఞానికులకు అంతర్జాతీయ ప్రయాణపు గ్రాంట్లు ఇవ్వడము, వైజ్ఞానిక పరికరాలతోసంకళాశాలలకు గ్రాంట్లు యివ్వడం, అవసరమైన పరికరాలను తయారు చేయడానికి కేంద్ర వర్క్షాపులను నెలకొల్పడం.

భారతీయ విశ్వవిద్యాలయాలకు చెందిన అధ్యాపకులను సాంకేతిక శిక్షణ నిమిత్తం ఏటావిదేశాలకు పంపుతున్నారు. ఆ దేశానికి వచ్చే విదేశీ శాస్త్రజ్ఞులను ఉపన్యాసాలు ఇవ్వవలసిందిగాను ఆయా సమస్యల పరిష్కారములో తోడ్పడవలసిందిగాను కోరడం జరుగుతోంది.

విజ్ఞాన బోధన, పరిశోధనను అభివృద్ధి పరిచే విషయమై చర్చలు జరిపే నిమిత్తం, కొందరు వైజ్ఞానికులను ఈ సంవత్సరంలో విదేశాలు పంపుతున్నారు-శాస్త్రబోధనా పద్ధతులను పరిశోధనా సౌకర్యాలను పరిశీలించి వచ్చే నిమిత్తం యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను తాలూకు ఒక ఆఫీసరును 1957 లో బ్రిటన్, రష్యా, జపానులకు పంపారు.

సామాజిక రేడియో సెట్లు

మామూలుగా సామాజిక రేడియో సెట్లను 1,000 మొదలు 5,000 వరకు జనాభాగల గ్రామాలకు సరఫరా చేయడం జరుగుతోందనీ, కాని కొన్ని ప్రత్యేక సందర్భాలలో వెయ్యేసిలోపు జనాభాగల రెండు గ్రామాలు, దాని అంతకంటే ఎక్కువగ్రామాలు ఉమ్మడి సెట్టుకావాలని కోరేట్లయితే, అలా సెట్టు సరఫరాచేసే అధికారం రాష్ట్రప్రభుత్వాలకుఇవ్వబడిందనీ, రేడియో సమాచార శాఖమంత్రి డాక్టరు వి.వి. కేస్కర్ లోక్‌సభలో మధుసూదనరావుకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక రేడియో సెట్లపథకం క్రింద రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు సప్లయిచేసిన రేడియో సెట్ల వివరాలను మంత్రి తెలియజేశారు. 1957-58లో 10591; 1958-59 లో 11,430; 1959-60లో 11,672 సెట్లు సప్లయి చేయడం జరిగింది.

ఢిల్లీలో మృతవీరుల స్మారక చిహ్నం

ఢిల్లీలో మృతవీరుల స్మారక చిహ్నం నిర్మాణానికి నియమితులైన శిల్పికి స్టుడియో ఏర్పాటు చేయడానికి కేంద్రపబ్లిక్ వర్క్సుశాఖ చర్యలు తీసుకుంటోంది.

ఈవాళ లోకసభలో శ్రీ ఎ. ఎం. తారిఖ్, శ్రీ నావల్ ప్రభాకర్, శ్రీ ఎన్. ఎం. జెనర్జీ, శ్రీ డి. సి. శర్మ, శ్రీ అస్సర్, శ్రీ భక్తదర్శన్, శ్రీమతి యీలాపాల్ చౌదరీ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ, కేంద్ర నిర్మ

కొన్ని సూచనలు:

గ్రేటర్ హైద్రాబాద్ అందగింపు

"నగరవాసి"

ముక్కోటి తెలుగుల రాజధాని నగరం మహానగరంగా రూపొందటం తెలుగుప్రజలందరకూ గర్వకారణం. నగరవాసులకు సకల సౌకర్యాలనిస్తూ, నగర అతిథులకు అందరవిరజిమ్ముతూ, నీటుగా, శివిగా, దీటుగా నిలబడి తెలుగుప్రజలసంస్కృతిని, తెలుగుప్రజల కాంతిని వెదజల్లు మహానగరంగా విలసిల్లటానికి హైదరాబాదు నగరానికి పుట్టిని, శక్తిని, చైతన్యాన్ని అందించవలసినబాధ్యత, భారము గ్రేటర్ హైదరాబాదు నగర మేయరుపైన, కమీషనర్ పైన, కౌన్సిలర్స్‌పైన—ముఖ్యంగా మన పరిభుత్వంపైన— ఉన్నదని చెప్పటం అప్రస్తుతంకాదు.

హైదరాబాదు నగరం అందమైన నగరమనిపేరు. పేరులోఉన్న అందమేగాని నగరంలోఉన్న అందం కాలిబాటపైనడిచే బాటసారికి తెలియదు నగరవాసికేగాక, నగరానికివచ్చే అతిథికి తను సులభంగా తెలుసుకోగలిగే చిరునామాలు, నగరఅందం అందించే విషయం నూతన నగరపాలకవర్గం మరచిపోదని భావిస్తూ, అందుకు అవసరమైన కొన్ని తోచిన సూచనలు చేస్తున్నారు.

ఇంటినెంబర్లు-మెయిన్‌రోడ్స్‌కు పేర్లు-ప్రధానరాజమార్గం

గ్రేటర్ హైద్రాబాద్ నగరానికి ఒకేఒక ముఖ్యమైన రాజబాటను నిర్మాణించాలి- (మద్రాసు మౌంట్‌రోడ్లా వలె). సికింద్రాబాద్ స్టేషన్-క్లాక్‌టవర్- (ఎడమవైపుకు)-మహబూబ్ కాలేజి-రాష్ట్రపతిరోడ్- (తాజ్ మహల్ హోటల్‌నుండి పేరడైజ్‌కు పోయే రోడ్‌కాదు)—హుస్సేన్ సాగర్-టాంక్‌బండ్‌రోడ్-(ఎడమవైపుకు) బషీర్‌బాగ్‌రోడ్-ఎంబసీ-బషీర్ బాగ్ సెంటర్- నిజామ్‌కాలేజి-స్టేట్ బ్యాంక్ – అబిడ్స్ - సెంట్రల్ బ్యాంక్-రెసిడెన్సీ- (కుడివైపుకు)కోఠి రోడ్- పుత్లీబావులీసెంటర్- సరాసరిరోడ్- (ఆర్ టి. సి బస్సులు టరన్ అయ్యేరోడ్‌కాదు)- గౌలిగూడాచమన్-ఉస్మానియా మెడికల్ కాలేజ్- అఫ్‌జల్‌గంజ్-మూసీరివర్ బ్రిడ్జ్- చార్‌మినార్- ఫలక్‌నామా పేలస్- (అంటే సికింద్రాబాద్ స్టేషన్ నుండి ఫలక్‌నామా పేలస్ వరకు ఉన్న రోడ్)— ఈసుదీర్ఘ ప్రధానమార్గానికి రాష్ట్రపతిరోడ్ అని పేరుపెట్టాలి. ఈరోడ్‌నుతాకే ప్రతిరోడ్‌కు పేర్లు పెట్టాలి. వాటిని మెయిన్‌రోడ్‌గా గుర్తించి, వాటిని క్రాస్‌చేసేరోడ్స్‌కు క్రాస్‌రోడ్ నెం ఒకటి, రెండు అని పేర్లుపెట్టాలి ప్రతిఇంటికివరుసనెంబరు వేయాలి. వార్డునెంబరువగైరాలు (3-4-57 అని పెద్ద నెంబరు ఉండకూడదు) ప్రతిరోడ్‌పైన తారువేయాలి. సిమెంట్‌రోడ్స్‌వేసినా, వేయకపోయినా ప్రతిరోడ్ తారురోడ్‌గావేయాలి ఫుట్‌పాత్‌లపైనకూడ తారు- బ్లాక్ మెటలింగ్ చేయించాలి. హైద్రాబాద్ కార్పొరేషన్ ప్రస్తుతం యీవిషయంలో చాలా నిర్లక్ష్యంవహిస్తున్నది.

ట్రాన్స్‌పోర్టు సౌకర్యాలు

సికింద్రాబాద్ స్టేషన్‌ను హైద్రాబాద్‌స్టేషన్‌గాపేరుమార్చి దానిని సెంట్రల్ స్టేషన్‌గాపిలవాలి. ప్రస్తుత హైద్రాబాద్ స్టేషన్‌నుండి లోకల్ ట్రయిన్స్ సెంట్రల్ స్టేషన్‌కు నడవవచ్చును. దాంట్లోఉన్న అసౌకర్యం తొలగించటానికి సెంట్రల్ స్టేషన్‌నుండి ఎక్కువ ఆర్.టి.సి బస్సులను నడుపవచ్చును. అంతేగాక టాక్సీలవారు ఒక ఫేర్‌మాత్రమే తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్నమాదిరిగా రెండు ఫేర్స్ తీసుకోవటం నేరమని ఖచ్చితంగా పరిభుత్వం ఉత్తర్వులుజారీచేయాలి. గ్రేటర్ హైద్రాబాద్‌లోఉన్న సిటీ సర్వీస్ రూట్సు అన్నీ సెంట్రల్ స్టేషన్ నుండి స్టార్టుకావాలి. బస్సురూట్స్ నెంబర్లు తిరిగి క్రమపద్ధతిలో ఉండునట్లు మార్చాలి.

పరిశుభ్రత అందం

రోడ్స్ చాలాశుభ్రముగాఉంచాలి కనీసం ప్రధానమార్గాలపైనయినా ఫుట్‌పాత్‌లమీద, దుకాణాలను, లాగుడుబళ్ళను ఉండనివ్వకూడదు. ప్రస్తుతం హైద్రాబాద్, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్స్ దగ్గరఉన్నరోడ్స్ గమనించండి. సికింద్రాబాద్ స్టేషన్‌నుండి మార్కెట్‌కుపోయే రోడ్‌లో లాటరీస్ దగ్గరనుండి రిబ్బన్, తలదువ్వెన లదాకా అన్ని చిల్లరదుకాణాలు రోడ్‌ప్రక్కనే-ఫుట్‌పాత్‌లపై నిలిచి ఉంటాయి. నగరానికివచ్చే అతిథి నగరం ఒక మార్కెట్‌లా గోచరించులాగున ఉంచటం సవ్యంకాదేమో పల్లదుకాణాలవారికి, చిన్న చిన్న వస్తువులమ్మేదుకాణాలవారికి దౌకాగా కార్పొరేషన్ దుకాణాలుకట్టిఇస్తే ఈ బెడదఉండదేమో. ఈవిషయంలో పోలీసువారుకూడ సహకరించవలసి ఉంటుంది.

భవనాలు

ప్రభుత్వము నిర్మిస్తున్న భవనాలు నగరానికి శోభచేకూర్చేప్రదేశాలలో నిర్మించుట చాలా ముఖ్యము. రైల్వేస్టేషన్‌దగ్గర (కుడి, ఎడమవైపుల ఖాళీప్రదేశంలో) విశాలమైన ఎత్తుఅయినప్రభుత్వభవనాలుపి.డబ్ల్యు.డి. ఆఫీసులకుగాని, స్కూల్స్‌కుగాని, హాస్టల్స్‌కుగాని నిర్మించవచ్చును హుస్సేన్‌సాగర్ ప్రారంభంలో హైదరాబాద్ వైపున-సెక్రటేరియట్ రోడ్ లిబర్టీటాకీస్ బషీర్‌బాగ్‌రోడ్ కలిసే జంక్షన్‌లో—ఇప్పుడు గొయ్యిఉన్న చోట —పదెనిమిది అంతస్థుల సెక్రటేరియట్ భవనాలు కడితే నగరానికి శివిరాగలదు. అదేవిధంగా హుస్సేన్ సాగర్ మొదట్లో (సికింద్రాబాద్ వైపున-కవాడిగూడ రాష్ట్రపతిరోడ్ కలిసే సెంటర్ ప్రాంతంలో-) విస్తృత హైద్రాబాద్ కార్పొరేషన్, భవనాలను- పదెనిమిది అంతస్థులతో- నిర్మించాలి. హైద్రాబాద్ నగరమధ్యలో ఉన్న కొండలపై ప్రభుత్వ కార్యాలయాలకుగాని, హాస్టల్స్‌కుగాని, కాలేజీలకుగాని, పెద్దపెద్దభవనాలు నిర్మిస్తే బాగుంటుంది. ఎత్తుఅయిన భవనాలు నిర్మించుటకు ప్రయివేట్ వ్యాపారస్థులను ప్రోత్సహించి ఉత్సాహపర్చటం అవసరము. రెసిడెన్సీ సెంటర్‌లో ఒకవైపున ఆంధ్రబ్యాంక్‌వారు ఎనిమిది అంతస్థుల భవనం నిర్మించటం హర్షణీయం. ఆసెంటర్‌లో మిగతా మూడువేపులా మూడు మహోన్నత భవనాలు వెలయగలవనిఆశ. లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్‌వారు మద్రాసులోవలె అంతస్థులభవనం నిర్మించటానికి ప్రభుత్వంప్రోత్సహించవలెను. రవీంద్రభారతి-సేషనల్ థియేటర్. పదెనిమిది అంతస్థుల భవనంగా నిర్మింపబడి- అందులోనే నాటకప్రదర్శన మందిరం, పబ్లిక్ లైబ్రరి, నేషనల్ మ్యూజియమ్, సాలార్ జంగ్ మ్యూజియం, సంగీతసాహిత్య,నాటక లలితకళల ఎకడామీల కార్యాలయాలు, సంగీతనృత్యకళాశాల,చిత్రలేఖన కళాశాల, గ్రామకుటీర పరిశ్రమల శాఖలు, వ్యాయామకళాశాల, స్విమ్మింగ్‌పూల్, వగైరాలుపెడితే, నగరానికి వచ్చేఅతిథులు, నగరవాసులు ప్రజలు అన్ని ఆర్టును, ఒకేభవంతి ప్రాంగణంలో అందుకోటానికి, గ్రహించటానికి అనుపుగా ఉంటుంది. ఆంధ్రభారతి భవనం శాసనసభా భవనానికి ఎదురుగా, శివిగా నిలబడతారని ఆశ. హుసేన్‌సాగర్ ప్రారంభం(హైదరాబాద్ వైపు)నుండిహుసేన్ సాగర్ చివరవరకు (సికింద్రాబాద్ ప్రారంభంవరకు) అర్ధచంద్రాకారంలో పవర్ స్టేషన్ రాజభవన్, మంత్రిలనివాసగృహాలు, రైల్వేలైన్ మీదుగా (ప్రస్తుతం టాంక్‌బండ్‌రోడ్ అంతటిరోడ్) రోడ్‌నిర్మించాలి. ప్రస్తుతం టాంక్‌బండ్‌రోడ్డుకుఉన్న శివి అరోడ్డుకుకూడ వచ్చేటట్లుచేయాలి. అరోడ్డుకు హుస్సేన్‌సాగర్‌కు మధ్యనున్న ప్రదేశాన్నిచక్కనిగార్డెన్స్‌తో సాయంకాలం ప్రజలు చల్లదనం, అనుభవించే వాహ్యాళి ప్రదేశంగా రూపొందించాలి గవర్నమెంట్‌కు తపికఉంటే, ఆరోడ్డుకు అవతలివైపున వరుసగా ఎత్తయిన భవనాలునిర్మించి కార్యాలయాలు పెట్టవచ్చును మద్రాస్ నగరపు పారిస్‌కార్నర్- బ్రాడ్‌వేసెంటర్- సెంట్రల్ స్టేషన్- మౌంట్‌రోడ్డు-తౌజండ్‌లైట్స్- మెరినాబీచ్- మొదలుగాగల ప్రాంతాల వైశిష్ట్యం సౌందర్యం-కొంత మనరాజధాని నగరం సంపాదించుకొంటే— మహమ్మదీయ సంస్కృతికి చిహ్నమైన బురుజులతో విలసిల్లే అందమైన విశాలభవనాలతో, జనసందోహం తక్కువగాఉండే విశాల రాజమార్గాలతో చార్లలో పయనించే యాత్రికులకు, అతిథులకు అందంగా కనబడే హైద్రాబాద్ నగరం- కాలిబాటపై నడిచే బాటసారికికూడ సౌందర్యవంతంగా, సౌఖ్యవంతంగా గోచరించగలదు.

పేటలపేర్ల మార్పు

నగరంలో కొన్ని పేటల పేర్లు మార్చువేయటం ఎంతైనా అవసరం. దోమలగూడా-నల్లగుంటచిక్కడపల్లి-వగైరా గూడలతో, పల్లెలతో ఉన్న పేర్లు మార్చి నాగరికపేర్లు (వివేకనగర్, విద్యానగర్, సరస్వతీనగర్, శాంతినగర్, ఆనంద్‌నగర్, కాంతినగర్ వగైరా) పెడితేబాగుంటుంది దోమలగూడాలోదోమలుఉంటాయని, నల్లగుంట గుంటలతో నిండిఉంటుందని, చిక్కడపల్లిలో పగలేచీకటిగా ఉంటుందని (ఇరుకుఅయినఇళ్ళతో) నగరఅతిథులు నవ్వుకొనే అవకాశం కల్పింపరని ఆశ.

ఈ ఆశలు, సూచనలు సజీవము రౌతవని, నిర్జీవంగా నేలపాలుకావని ఆశించటం- అత్యాశకాదని భావిస్తున్నాను.....

భూగోళ గడియారం

(రచన: వి. మెజ్నెత్సేవ్)

ఈ ప్రకృతిలో ఉరేనియం, రేడియం, రాడన్‌లలాంటి అనేక రేడియో ధార్మిక ధాతువులు ఉన్నాయి వాటి క్షీణింపు అన్ని పరిస్థితులలోనూ ఒక క్రమాన్నుసరించి జరుగుతుంది. ప్రతి ఒక్క ధాతువుకూ అది యెంత మొత్తంలో ఉన్నా, రేడియో ధార్మిక వస్తువు సగభాగము క్షీణించిపోయేందుకు ఒక నిర్ణీతమైన కాల పరిమితి ఉన్నది. ఉదాహరణకు మనం ఒక కిలోగ్రాము ఉరేనియంను తీసుకొన్నట్లయితే దానిలో సగభాగం (500 గ్రాములు) క్షీణించటానికి 450 కోట్ల సంవత్సరాల కాలం పడుతుంది. మిగిలిన సగభాగంలోని సగం యురేనియం (250 కిలోగ్రాములు) మరి 450 కోట్ల సంవత్సరాల కాలంలో క్షీణించిపోతుంది.

సగభాగం రేడియో ధార్మిక పరమాణువులు క్షీణించిపోయే కాలాన్ని అర్ధ జీవితం అని అంటారు. వేర్వేరు రేడియో ధార్మిక వస్తువులకు అర్ధ జీవిత కాల పరిమితి వేర్వేరుగా ఉంటుంది. ఉదాహరణకు, ఉరేనియం అర్ధ జీవితము 450 కోట్ల సంవత్సరాలు, రేడియం అర్ధ జీవితం 1,590 సంవత్సరాలు, కర్బనం అర్ధ జీవితము దాదాపు 5,700 సంవత్సరాలు.

రేడియో ధార్మిక క్షీణింపు రేటును తగ్గించటానికి విజ్ఞాన శాస్త్రవేత్తలు ప్రయత్నించి విఫలులయ్యారు. రేడియో ధార్మికవస్తువులు యెర్రగా కాల్చబడ్డాయి. ఒత్తిడికీ, విద్యుత్ శక్తి ప్రభావానికీ గురి చేయబడ్డాయి. అయినప్పటికీ క్షీణింపు రేటు మారలేదు. రేడియో వస్తువులయొక్క యీ లక్షణం మన భూమండలంయొక్క చరిత్రలో వివిధ దశలను నిర్ణయించటానికి తోడ్పడుతున్నది. కాని అది యెలా నిర్ణయింపబడుతున్నది?

సహజంగా లభించే రేడియో ధార్మిక వస్తువులలో రేడియోధార్మిక కర్బనం ఒకటి. వాతావరణం పైపొరలలో విశ్వాంతరాళం నుండి వచ్చే కాస్మిక్ కిరణాల ప్రభావము కలిగినప్పుడు మామూలు నత్రజనినుండి యేర్పడుతుంది. గాలిలో ఉండే రేడియో-కర్బనము యెప్పుడూ ఒకంతే ఉంటుంది. ఎన్ని రేడియో ధార్మిక పరమాణువులు క్షీణించిపోతాయో మళ్లీ అన్ని కొత్త రేడియో ధార్మిక పరమాణువులు యేర్పడుతాయి. ఈవిధంగా ఉత్పత్తి అయిన రేడియో ధార్మిక కర్బనము ప్రాణవాయువుతో కలసి రేడియో ధార్మిక బొగ్గు పులుసువాయువు అవుతుంది.

బొగ్గు పులుసువాయువు మొక్కలకు ఆహారం. మొక్కలు తమ కణాలను నిర్మించుకోడానికి దీనిని విని యోగించుకొంటాయి. మామూలు కర్బనముయొక్క పరమాణువులు మొక్కలలోకి ప్రవేశిస్తాయి. వాటితోపాటు స్థిరత్వంలేని రేడియో ధార్మిక పరమాణువులు కూడా మొక్కల్లో ప్రవేశిస్తాయి. మొక్కల నుండి అవి జంతువుల శరీరాల్లోకి ప్రవేశిస్తాయి.

ఇక్కడ మనం ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించవలసి ఉంటుంది. మొక్కలుగానీ, జంతువులుగానీ బ్రతికిఉండి ఆహారాన్ని తీసుకొంటున్నంతకాలం వాటిలోని రేడియో ధార్మిక కర్బన పరమాణువులు ఒకే అంతగా ఉంటాయి. నశించిపోయిన వాటి స్థానంలోకి క్రొత్తవి వచ్చి చేరుతూ ఉంటాయి. కాని ఆ మొక్క, లేదా జంతువు చనిపోయినప్పుడు రేడియో ధార్మిక కర్బనము సరళరా అగిపోతుంది. ఆ సమయము నుండే "అణు కర్బన గడియారం" పని చేయటం ప్రారంభిస్తుంది. చనిపోయిన మొక్క; లేదా జంతువులోని అస్థిర కర్బనాణువుల సంఖ్య ఒక క్రమబద్ధతిలో క్షీణించటం మొదలవుతుంది. 5,700 సంవత్సరాల్లోకంటికి కనబడని రేడియో ధార్మికఅణువుల సంఖ్య సగానికి తగ్గిపోతుంది 11,1;400 సంవత్సరాల్లో నాలుగో వంతుకు తగ్గిపోతుంది; 17,100 సంవత్సరాలలో ఎనిమిదో వంతుకు తగ్గిపోతుంది.

ఈ విశేష లక్షణాన్ని బట్టి మొక్కలు, జంతువులు యెంత కాలం క్రితం చనిపోయాయో చాలా ఖచ్చితంగా నిర్ణయించవచ్చు వాటి అవశేషాలలో రేడియో ధార్మిక కర్బనం యెంత ఉన్నదో దానినిబట్టి యీ విషయం నిర్ణయింపబడుతుంది.

ఈ "కర్బనపు గడియారం" పురావస్తుతత్వశాస్త్రవేత్తలకూ, చరిత్రకారులకూ అత్యంతంగా తోడ్పడుతుంది. ప్రపంచ మ్యూజియంలలో ప్రాచీనకాలపు వస్తువులు అనేకము ఉన్నాయి. ఆ వస్తువులు యెంత కాలం క్రితానివో ఇంతవరకు కొన్ని పద్ధతులననుసరించి అందాజాగా నిర్ణయింపబడుతూ వచ్చింది. ఇప్పుడు ఆ విషయాన్ని పైన చెప్పిన పద్ధతి ద్వారా చాలా ఖచ్చితంగా నిర్ణయింపవచ్చును.

ఈజిప్టులోని ఒక రాజు గోరీలో యితర వస్తువులతోపాటు ఒక పడవ కూడా దొరికింది. ఆ పడవ 3,750 సంవత్సరాలనాటిదయి ఉంటుందని పురావస్తు శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతూవచ్చారు. తర్వాత పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్తలు ఆ పడవ యొక్క కొయ్య ముక్కను తీసుకొని దాని కర్బనంలోని ఒక్కొక్క గ్రాములో యెన్ని రేడియోధార్మిక అణువులు ఉన్నాయో నిర్ణయించారు. తర్వాత క్రొత్తగా నరుకబడిన చెట్లులో యీ రేడియో ధార్మిక అణువులు యెన్ని ఉన్నాయో కనుగొనబడ్డాయి. దానినిబట్టి ఆ పడవ 3,620 సంవత్సరాల క్రితంనాటిదని ఖచ్చితంగా నిర్ణయింపబడింది.

సోవియట్ దేశంలో త్రైమిక్ద్వీపకల్పపు మంచులో దొరికిన ఒక ప్రాచీనకాలపు ఏనుగు యెన్ని సంవత్సరాల క్రితందో తెలుసుకోటానికి యీ పద్ధతి ఉపయోగింపబడింది. ఆ ఏనుగు 12,000 సంవత్సరాల క్రితం మంచులో కప్పబడిపోయినట్లు తేలింది.

లక్షలు, కోట్ల సంవత్సరాల్లో కాలం కొలత

కాని కొన్నికోట్ల సంవత్సరాలక్రితము జరిగిన సంఘటనలను గురించి మన "కర్బనపు" గడియారం తెలియజేయగలదా అన్న ప్రశ్న వస్తుంది. దురదృష్టవశాత్తు అది అలా చేయలేదు. "కర్బనపు" గడియారం కొన్ని వేల సంవత్సరాల క్రితపు విషయాలను గురించి మాత్రమే తెలియజేయగలదు. కారణం యేమిటంటే 60,000 సంవత్సరాల కాలం గడిచేటప్పటికి మరణించిన మొక్క; లేదా జంతువు యొక్క అవశేషాల్లోని రేడియో ధార్మిక కర్బనాణువులు చెయ్యవలసంతుకంటేకూడా తగ్గిపోతాయి; అలాంటప్పుడు అవి యెంతగా ఉన్నాయో కనుగొనటం చాలా కష్టమైపోతుంది.

అయినప్పటికీ యురేనియంలాంటి సహజమైన రేడియోధార్మిక వస్తువులపరమాణువులు కర్బనపు పరమాణువుల సహాయానికి వస్తాయి. యురేనియము పరమాణువుల క్షీణింపు ప్రక్రియ కొన్ని కోట్ల సంవత్సరాలపాటు కొనసాగుతుంది. ఈ క్షీణింపు పర్యవసానముగా చివరలో హీలియం, సీసం యేర్పడుతాయి. పది లక్షల సంవత్సరాలలో ఒక గ్రాము సహజ యురేనియం దాదాపు గ్రాములో 1/10,000 వంతు సీసాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఉరేనియం ఉన్న వస్తువు యెంత ప్రాచీనపుదైతే అందులో అంత యొక్కువగా సీసం ఉంటుంది. ఏదైనా ఒక రాయిలోని సీసం, యురేనియంల నిష్పత్తిని కనుగొనగలిగినట్లయితే ఆ రాయి యెంత కాలం క్రితందో చెప్పటం సాధ్యమవుతుంది.

ఇటువంటి "యురేనియం గడియారం" మన భూమండలంయొక్క కోటానుకోట్ల సంవత్సరాల చరిత్రను గురించి తెలియజేయగలుగుతుంది. ఒక కిలోగ్రాము యురేనియంలో ఒక గ్రాము సీసం యేర్పడేటప్పటికి దాదాపుగా 80 లక్షల సంవత్సరాల కాలం పడుతుంది. యురేనియం లోని పావు భాగం సీసంగా మారటానికి 200 కోట్ల సంవత్సరాలు పడుతుంది. పదివేల కోట్ల సంవత్సరాల తర్వాత మాత్రమే భూమిలోని యురేనియం అంతా సీసం, హీలియంలుగా మారిపోతుంది.

మానవుడి ఆకాంక్షపైనగానీ, ప్రకృతి శక్తులపైనగానీ ఆధారపడి ఉండని యీ యురేనియం పరమాణువు గడియారం దేనిని తెలియజేస్తుంది? భూమండలపు పైభాగము 300 కోట్ల సంవత్సరాల క్రితం యేర్పడిందని యిది విజ్ఞాన శాస్త్రవేత్తలకు తెలియజేస్తుంది. అసలు భూమండలము యేర్పడి ఇంకా యెక్కువ కాలం- నాలుగు, లేదా ఐదు వందల కోట్ల సంవత్సరాలపైగా- అయివుంటుంది.

భూమండలంమీది మొట్టమొదటి రాళ్ళలోవలెన కరేలియా రాళ్ళు 200 కోట్ల సంవత్సరాల క్రితం యేర్పడ్డాయని "యురేనియం గడియారం" తెలియజేస్తుంది. ఉరల్స్, టియిన్‌షాన్ పర్వతశ్రేణులు, 20-30కోట్లసంవత్సరాల క్రితం యేర్పడ్డాయి.ఆల్ప్స్; హిమాలయాలు; కాకసస్ పర్వతశ్రేణులు ఉరల్స్, టియిన్‌షాన్ పర్వతశ్రేణులు యేర్పడిన తర్వాతనే యేర్పడ్డాయి.

ఈ రేడియో ధార్మిక గడియారమును యింకా అభివృద్ధి చేయటానికి విజ్ఞాన శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు.

కాలిబాట

మూలం: శ్రీ కమలాకాంతపర్మ* అనువాదం: శ్రీమతి వి. రామశేషమ్మ

(స్వాతంత్ర్య దినోత్సవ సంచికతరువాయి)

సమయం అర్ధరాత్రి. పన్నెండు రోజులు. మామిడితోపులోని చెట్లు గాఢమైన కాగిలిలో నిద్రపోతున్నాయి.

నాకు ఆరోజున రాత్రి అన్న మాటలన్నీ ఇప్పటికీ బాగా జ్ఞాపకమే. మొన్ననే జరిగినట్లుగా అనిపిస్తుంది. నేను గడిచిపోయిన రోజులలోని చిన్న చిన్న విషయాలను కూడా జ్ఞాపకం చేసుకొంటున్నాను. ఇంతలోనే నువ్వు పిలిచాడు.

"కాలిబాటా!"

ఆ అర్ధరాత్రి నిశ్శబ్దతలో ఆ తన కంఠం ప్రతిధ్వనించింది. నేను ఉలిక్కిపడ్డాను. ఇన్ని రోజుల తరువాత నువ్వు నన్ను పిలుస్తోంది. నాకు తూహాలం ఎక్కువైంది. నేను అడిగాను:

"ఏమిటి?"

నువ్వు కొంచెం సేపు వుండి మళ్ళీ పిలిచింది "కాలిబాటా!" అని.

బహుశ నా కంఠం వినిపించి వుండదు. నాకు ఆశ్చర్యం వేసింది. ఇవ్వాళ ఏమి క్రొత్త నటన జరుగుతుందా అనిపించింది. కాని వైకి మాత్రం యెంతో గంభీర స్వరంతో అన్నాను "ఏమిటి?"

నువ్వు అంది "కాలిబాటా! నేను నిన్ను ఒక్క విషయం అడగాలని అనుకుంటున్నాను."

"అడుగు" అన్నాను నేను.

"బహుశ నువ్వు ఇక్కడినుంచి ఇంకో చోటికి వెళ్ళిపోతున్నావని అనుకుంటాను" అన్నాడు.

ఆ సమయంలో నిజంగా పిడుగు పడ్డాకూడా నాకు అంత ఆశ్చర్యము వేసేది కాదు. ఇతనికి యెట్లా తెలిసిందీ! ఒకవేళ తెలిసిందీ అనే అనుకుందాము. తన కెందుకు? ఆ క్షణంలో నా మనస్సులో ఎన్నెన్నో ఆలోచనలు పరుగెత్తడం మొదలుపెట్టాయి. ఏమేమో తలపులు నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. కాని నేను నాస్వాస్థ్యాన్ని అంతటినీ అదుపుకొని ఎదో నెమ్మదిగా అన్నాను "అవును" అని.

నువ్వు కొంచెంసేపు ఆగి మళ్ళీ ఇలా అన్నాడు "నువ్వు యీ మామిడితోపులోనుంచి వెళ్ళిపోతున్నావు. నుంచిదే. నాకు చాలా సంతోషముగా వున్నది."

నేను ఏదో సమాధానం చెప్పబోతుంటే, నువ్వు ఆపి మళ్ళీ ఇలా అంది: "ఆగు! ముందర నేను చెప్పేది విను. మొట్టమొదట నువ్వు యిక్కడికి వచ్చినప్పుడు నేను ఎంతగా సంతోషించానో అంతగా ఎవరూ సంతోషించి వుండరు. నేడు నువ్వు మళ్ళీ ఇక్కడనుంచి వెళ్లేటప్పుడు నేను సంతోషించినంతగా బహుశ ఎవ్వరూ సంతోషించరు. దీనికి కారణము ఏమిటో నీకు తెలుసా?"

నేను ఏమీ మాట్లాడలేదు. అతను చెప్పుకుపోతున్నాడు. "నేను ఒక రోజు ఎలాగూ నీతో చెప్పుదామనే అనుకుంటున్నాను. నీఆతట నువ్వే వెళ్లటానికి నిశ్చయించుకున్నావు. ఇది మరీ మంచిదయింది." నేను ఏదో ఆలోచిస్తూ అన్నట్లుగా అన్నాను "ఏది జరిగినా అంతా మన మంచికోసమే" అని. నువ్వు మళ్ళీ అన్నాడు "కాలిబాటా! నువ్వు యిక్కడనుండి వెళ్ళిపోతున్నావు. బహుశ మళ్లీ తిరిగి రాకపోవచ్చు. నువ్వు వెళ్ళిపోక పూర్వమే నీతో నేను ఎప్పటినుంచో హృదయములో దాచుకొన్న ఒక మాట చెప్పాలని వుంది. వింటావా?"

నా హృదయంలో ఆ సమయంలో రెండు భావాలు ప్రవహిస్తున్నాయి. ఒకటి అనుమానము, రెండోది ఆశ్చర్యము. కాని అనుమానంకంటేకూడ ఆశ్చర్యమే ఎక్కువ వేసింది. నా కుతూహలాన్నంతటినీ కూడా అణచిపెట్టుకొని ఆ నాను "చెప్పుకుపో"...అని.

నువ్వు చెప్పటం మొదలుపెట్టింది "నేను చెప్పవలసింది ఎక్కువగా ఏమీ లేదు. రెండే రెండు మాటలు చెబుతాను. నేను నీతోఇంతవరకుఏమీ చెప్పలేదు. కారణం - ఇంతవరకు ఆ సమయం రాలేదు కాబట్టి. ఇప్పుడు ఆ సమయం వచ్చిందని తెలుస్తోంది. అందుకని చెప్తున్నాను."

నువ్వు కొంచెంసేపు ఆగి తన స్వభావసిద్ధమైన తాత్విక గంభీర స్వరములో ఇలా చెప్పటం మొదలుపెట్టింది. "మొదటి విషయం ఏమిటంటే నీ మీద నాకు అపారమైన ప్రేమ వున్నప్పటికీ ఇప్పటివరకూ నేను నీకు తెలియనీయలేదు. నువ్వు మొదటిసారిగా ఆకాశంలోని నక్షత్రపంక్తిలా యీ మామిడితోపులోనికి వచ్చి పడుకున్నప్పుడు నేను తాతను అడిగాను "తాతా! ఎవరు"ని?. తాత నవ్వుతూ అన్నాడు "నీకు కాబోయే భార్య" అని. నేను సిగ్గుపడ్డాను. అప్పటినుంచి యిప్పటి వరకు కనీసం ఒక యుగం గడిచిపోయి వుంటుంది. ఎన్నో వసంత ఋతువులు, ఎన్నో వర్ష ఋతువులు వచ్చిపోయాయి. ఈ మామిడితోపులోని దట్టమైన నీడలో పడుకొని మనమిద్దరం ఎన్నో కథలు విన్నాము, ఎన్నో పాటలు విని మర్చిపోయాము. ఎన్నిసార్లు మనం ఇద్దరం ఒకరొకరితో పోట్లాడుకున్నామో! జరిగిపోయిన రోజులనాటి ప్రతి చిన్న విషయం కూడా నా స్మృతిపథంలో శాశ్వతంగా నిలచిపోయింది. ఆ వంకరటింకర గీతలన్నింటినీ జోడించి ఆకారాల రూపంలో పెడితే, వాటినుంచి ఒకే ఒక అర్థం చెలువడుతుంది. అది యీ మామిడితోపులో ఉపేక్షించబడి, శూన్య జీవితం గడుపుతున్న సన్నగా చిన్నదైనటువంటి కాలిబాట జీవితాదర్శం ఒక యుగంలోనూ, ఒక జీవంలోనూ కాక, యీ సృష్టి ఉన్నంతకాలము ఇతరులకు మార్గదర్శకమవుతుంది. తనువుండకపోవచ్చు కాని దాని జీవితం యుగయుగాలవరకూ గూడ కళ్ళుకాలాలోకంలోని విస్తృత ఆకాశంలో స్త్రీలకు ఆదర్శప్రాయమై ఆకాశ దీపంలాగ మెరుస్తుంది. నాకు యింత మనస్సులో వున్నప్పటికీ, ఈరోజుపరకు నీతో ఏమీ చెప్పలేదు. ఇంతేకాదు, నేను నీ యెడల ఇప్పటి వరకు నిర్లక్ష్య భావాన్నే ప్రదర్శిస్తూవచ్చాను. ఆ ప్రుడ ప్రుడు హాస్యము తప్ప నేను ఇంతకంటే నీయెడల ఇంక ఎలాటి భావాన్ని ప్రదర్శించినట్లు జ్ఞాపకము రావటము లేదు. దీనికి ఒకే ఒక కారణం వుంది.

కాలిబాటా! నిన్ను నేను బాగా ఎరుగుదును. నీ హృదయం నాకు బాగా తెలుసు. భగవంతుడు నిన్ను ఎందుకు సృష్టించాడో కూడా నాకు తెలుసు. ఏ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని సృష్టికర్త నిన్ను ఈ మామిడితోపులో పరుపువలె పరచివున్న గడ్డిమీద వదలివెళ్ళాడో నాకు తెలుసు. నిన్ను భగవంతుడు ఏ పనికోసమై సృష్టించాడో, నువ్వు ఏ విధంగా నడుచుకుంటే ఆ పని పూర్తి అవుతుందో కూడా నాకు తెలుసు. ఏ మహత్తర వుద్దేశాన్ని దృష్టిలో పెట్టుకొని నీ సృష్టి జరిగిందో, అది నాకు తెలిసినప్పటికి నీకు సహాయం చెయ్యాలని వున్నప్పటికి నేను నీకు ఏమీ సహాయం చెయ్యలేను. కాని ఒక్కటి మాత్రం చేయగలను. గాయకుడు తన రాగాన్ని ఆరోహణ, అవరోహణ మధ్యలనుంచి సరియైన స్థాయికి, సరియైన కృతికీసుకు వస్తాడు. శ్రోతలు అతనికి ఏ విధంగాను సహాయం చెయ్యలేరు. గాని ఆఖరుకి సరియైన కృతికి వచ్చినప్పుడు మాత్రం ఒక్కసారి "ఆ" అని తల మాత్రం ఊపుతారు అంతే. ఈజీవితంలోని మహత్తర ఆదర్శాన్ని నువ్వు వొంటరిగానే సాధించవలసి వస్తుంది. కాని నేను ఒక్కటి మాత్రం చెయ్యగలను. ఏ రోజు అయితే నీ జీవిత రాగం, మధ్యవున్న ఆవరోహాలన్నింటినీ దాటుకుంటూ -లక్ష్యాన్ని సాధించుకొని, ఇంటికి తిరిగి వస్తుందో, అప్పుడు నేను ఆ ఆనందంలో ముగ్ధుడనైపోయి తల ఆడిస్తాను. నీ జీవిత రాగం యొక్క ఆపరిపూర్ణ స్థాయిలోనన్ను నేను అర్పించుకుంటాను. విలీనమైపోతాను.

ప్రేమవలన స్వర్గం లభిస్తుంది కాని అంతకంటే ఉన్నతమైనది పవిత్రమైన స్థానం ఇంకొకటి వున్నది. ఇప్పుడు నువ్వు వెళ్లే మార్గం అదే. ప్రేమించటం అనేది అందరూ చేయగలుగుతారు కాని సేవ అనేది అందరి వలకాదు. ప్రేమించటం అనేది మనుష్య స్వభావం, కాని సేవ ఒక గొప్ప సాధనాశక్తి. ప్రేమ హృదయంలోవున్న సున్నిత భావాలన్నింటినీ ప్రతిబింబింపచేస్తుంది. సేవ వాటిని నలుమూలలకు వ్యాపింపజేయటానికి దోహదమిస్తుంది. ప్రేమించేవాళ్ళు తాము స్వయంగా ఇతరులకి ఒక లక్ష్యమై, తమకు వేరే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోవలసి వస్తుంది. కాని సేవ చేసేవారు తాము ప్రపంచానికి ఉపయోగించే ఒక సాధనముగా అయి, ప్రపంచాన్ని తమ సాధనాల తపోభూమిగా చేసుకోవలసి వస్తుంది. ప్రేమించటం యజ్ఞం చేయటంలాంటిది. సేవ

కథానిక:

ఎండమావులు

హిందీ మూలం: పండిత గోవింద వల్లభ పంత్,
తెలుగు: కె. జగదీశ్వర్ రావు

అది వసంతకాలంలో ఒక నాటినుండర సుప్రభాతం. అప్పుడే ఉదయించిన సూర్యుని లేత అరుణ కిరణాలు ప్రపంచాన్ని బంగారు పన్నెలో ముంచెత్తుతున్నాయి. మంద మందంగా వీస్తున్న మలయ పవనాలలో వాసవదత్త తన భవనంలోని ఒక కిటికీవద్ద నుంచుని అప్పుడే కన్ను తెరచిన ప్రపంచాన్ని పరికిస్తూంది. ప్రకృతి శోభలు ఆమెకు అనోరకమైన కైపెక్కిస్తున్నాయి. ఆమె ఆనందానికి అవధుల్లేవు.

వాసవదత్త తన కాలంలోని స్త్రీలోకంలో కెల్ల అందాల బరిణగా అంగీకరించబడింది. ప్రకృతి తన సమస్త వరాలను ఆమెకు ప్రసాదించింది. కాని క్రూరమైన విధి ఆమెనో వేశ్యకు కూతురుగా సంకల్పించింది. అందుచేతనే ఆమె ఈ పురాతన వృత్తిని అవలంబించవలసి వచ్చినది.

ఆమె దృష్టులు వాకిట గుమ్మంమీద పడి అప్పుడే లోపల అడుగు పెడుతున్న కాషాయాంబర ధారి యగు ఒకానొక సన్యాసిపై పడినవి. అతని చేతిలో భిక్షాపాత్ర యుంది.

ఆ సన్యాసి యువకుడు. అందమైన, విశాలమైన యాతని నేత్ర శోభ వాసవదత్త నేత్ర శోభలను పోలి ఉంటుంది. కాని అతని అందము వాసవదత్తవలె బహిర్కమైంది కాదు. విషయాసక్తత కంచు కాగడ్యా వెతికినా కాన్పించదు. నిర్లిప్తత, నిశ్చింత ఒకానొక అపురూపమైన విరాట గాంభీర్యం ఆ చూపుల్లో దొర్లుతూంటుంది. ప్రపంచంలోని సమస్త సుఖ, దుఃఖాలూ అతనిని క్షణమాత్ర విచలితుణ్ణి చేయలేవు.

అతని అందాల రూపం, గంభీర ముద్ర, ఉన్నత వంశ సంజాతుడైనందునవేమో అబ్బిన ఘనత..... వాసవదత్తను ఆకర్షించాయి. అసంఖ్యాకులైన యువకులు ఆమె ముందు నతమవనుంగులుగా ఆమె మనస్సు నిరాడంబరుడూ, నిరాడంబరుడూ నయిన సన్యాసి హరించాడు. ఆమె కాళిటవేపు మెల్లగా నడుస్తోంది. ఆమె కళ్ళకు గమనించిన సన్యాసి తన భిక్షాపాత్రి కను చాచాడు. ఆశతో ఆమె రెండు చేతులూ ముందుకు చాచింది ఏదో యివ్వబోతున్నట్లుగా. కాని ఆమె శూన్య హస్తాలను చూచి సన్యాసి నివ్వెరపోయాడు. "శూన్య హస్తాలతో వచ్చావు, నాకు ఏమీ యివ్వదలచుకోలేదా?" ఆ నాడు సన్యాసి.

వాసవదత్త మర్మాంతికమైన సన్నని చిరునవ్వి నవ్వింది. "ఓమని కుమారా నా చేతుల్లో ఏమిలేనంత మాత్రాన నేనేమి యివ్వలేనని భావించకుడు. మీ కింతవరకు ఎవ్వరూ అర్పించని దాన్ని నేనివ్వబోతున్నాను. నేనింతవరకు ఎవ్వరికూ యివ్వని బహుమానాన్ని యివ్వబోతున్నాను మీకు. సన్యాసి ఆమెవేపు ప్రశ్నార్థకంగా చూచాడు. "నేనొక అమూల్యమైన బహుమానాన్నిస్తున్నాను. కుబేరునికి ద్వీపైన ధనవంతులు, వర్తక ప్రముఖులు, అమాత్యులు, రాజులు, రారాజులు నా కటాక్ష వీక్షణానికి ఒకరితో ఒకరు పోటీపడ్డారు. లక్షలు, కోట్ల విరజిమ్మకున్నారు. అటువంటి నేను మీకు నా నిర్మల నిష్కలుషిత నిర్వ్యాజమైన అనురాగాన్ని అంకితం చేస్తున్నాను. యింకా ఏమీ యివ్వడం లేదనియే మీరు భావిస్తున్నారా?"

ఉపగుప్తుడు తన గంభీర దృష్టితో ఒక్కమారు ఆమెను అవలోకించాడు. ఆమె ప్రశ్నకు జవాబు మాత్రం యివ్వలేదు.

"ఆర్యా, ఏమిటి మీరాలోచించేది"? వాసవదత్త ధైర్యాన్ని సంతరించుకుని ప్రశ్నించిరి. "రండి నాతో ఈ ప్రాసాదంలో ఉండండి. నా అందాలకు బందీలై రారాజులు తపించిపోయారు. కాని నేను మీ బందీనై తరించి పోనివ్వండి". ఉపగుప్తుడు నిర్నిమిత్తంగా "అవసరం వచ్చినపుడు తప్పకుండా వస్తాను". అని ప్రత్యుత్తరమిచ్చి ఆమెకు మరుమాటాడే అవకాశము యివ్వకుండానే వెళ్ళిపోయాడు.

ఆమె స్తంభీ భూతయైంది. ఆమె ఆశించిందీ ప్రత్యుత్తరంకాదు. ఆమెకు "లేదు; కాదు" అనే సమాధానాలు జీవితంలో యింతవరకు లభించలేదు. ఈ నుండి కడగంటి చూపుకోసం ఎందరో యువకులు, అందగాళ్ళు, కోటీశ్వర్లు అగ్రులు వాచారు, ప్రాణేయపడ్డారు. కనుక ఒకానొక పురుష పుంగవుడు, అందునా సన్యాసి, ఎందుకూ పనికిరాని గోచిపాతరాయుడు; ఎంత పవిత్రమైన వాడైతే మాత్రం ఏమి..... ఇలా ముఖంమీద చరుపు చరిచి వెళ్ళాడని ఆమె విశ్వసించలేకపోయింది. ఈ విపరీత పరిస్థితి ఆమెను అతనివేపు బలంగా ఆకర్షించింది. ఆమె సన్యాసి ప్రేమకై వేగిపోతోంది.

రోజులు వారములలోకి మారాయి. మాసాలలోకి దొర్లిపోతున్నాయి ఉపగుప్తుని జాడలేదు. వాసవదత్త పేరు దశదిశల్లో మార్మ్రోగిపోతోంది. ఆమెవద్దకు మొదటికంటే అధికముగా సుప్రసిద్ధులూ, ముఖ్యులు, బలవంతులు, ధనవంతులు వచ్చిపోతూనే ఉన్నారు. కాని ఆమె వేచివున్నవాడు మాత్రం రాలేదు. ఒక్కొక్కసారి ఆమె తన సమస్త ఆభరణములను, విలువైన వస్త్రాలను ధరించి వాకిట గుమ్మంలో వేచియుండేది; సన్యాసి ఆ దారిన పోతాడేమోనని. కాని ఆమె చివరకు నిస్పృహతో గృహాభ్యంతరానికి ఏగవలసి వచ్చేది.

శిశిరం వచ్చింది. ఒక నాటి సాయంత్రం ఉపగుప్తుడు గంగా తరంగిణీ తీరంవెంట నడచి తన విహారానికి వెళ్ళున్నాడు. అప్పుడే సూర్యుడస్తమించాడు. రాత్రి వేగంగా ధాత్రిని ఆలముకుంటూంది. నిండు చంద్రుడు నీల గగనంలో వ్రేలాడుతున్నాడు. విశాలమైన నదీ ప్రవాహం, సువిశాలమైన సైకత శ్రేణుల పై తిన్నగా దొర్లిపోతూంది. కొద్ది దూరం వరకు ఉపగుప్తుడు దట్టమైన అడవిని దాటాలి. అతడీ దారిన ఎన్నోసార్లు అనుసరించాడు. కనుక ఆ దారిని గురించి అతనికి అట్టే ఆలోచనలేదు. ఆలోచనా సాగరంలో మునిగియుండి తన వెనుక ఒక క్రూర జంతువు పొంచి వస్తూన్నది చూడలేదు. ఒక సింహం నదీ తీరంలో నీరు త్రాగుటకైవచ్చి సన్యాసిని చూచి వెంటబడింది. కాని ఒక్క వేటకాడు సన్యాసి పడిన సంకటావస్థను గమనించి గురిచూచి సింహం ఎదలో తనవాడి బాణాన్ని దించాడు. మృగరాజు గర్జనతో అడవి దద్దరిల్లింది. గాలిలో ఉవ్వెత్తునలేచి పడి తగిలిన గాయపు బాధ తట్టుకోలేక యిటూ, అటూ పొర్లుతోంది-సింహం.

ఉపగుప్తుడు సింహ గర్జనకు తన ఆలోచనా సమాధినుండిఉలికిపడ్డాడు. సింహం గిల గిలా కొట్టుకొంటూంది. వేటగాడు విల్లు, అమ్ములు చేత ధరించి సమీపించాడు. సన్యాసి తనకు కృతజ్ఞతలు చెప్తాడు అని భావించిన వేటగాడు ఆశ్చర్యపోయాడు. కాగా ఉపగుప్తుడు సింహాన్ని చంపజూచిన వేటగానిని నెమ్మదిగా మందలించాడు కూడా. భగవాన్ బుద్ధుని మాటలు ఉపగుప్తుడు వినిపించేవరకు వేటగాని ఆశ్చర్యమునకు అంతులేదు. అన్ని జీవకోటుల పవిత్రతను గురించి అతడు చెప్పాడు. ఏ ప్రాణికోటినీ ఏ విధంగా గాయపరచకూడదని బోధించాడు. ఆ తియ్యని కంఠ ధ్వని, ఆ గంభీరమైన పలుకులు వేటగాని మనస్సును మార్చివేశాయి. విల్లమ్ములను అక్కడే విసర్జించి ఎవరికీ ఏ విధమైన హాని చేయకుండా అతడు తెరువు చూచుకుంటానానే ప్రతినతో వేటగాడు వెళ్ళిపోయాడు.

అతడు వెళ్ళిపోయిన తర్వాత ఉపగుప్తుడు సింహం వేపు తిరిగి నెమ్మదిగా దాని గుండెల్లో గ్రుచ్చుకున్న బాణాన్ని లాగివేసే ప్రయత్నంలో మునిగిపోయాడు. నదీ తీరంలో తెలివాచావలుదించి ఒకానొక పడవ తనవేపు వస్తూండడం అతడు గమనించలేదు. సన్నగా ఎలుగెత్తి పాడుచున్న స్త్రీ కంఠం కూడా అతన్ని ఆకర్షించలేదు. పడవ ఒడ్డు తాకింది. వాసవదత్త దిగుతూనే ఉపగుప్తుని గుర్తించింది. పరుగునవెళ్ళి యతని చేయితట్టుకొంది.

"ఏమిటి మీరు చేసేది? సింహం క్రూర జంతువు కదా! మీ ప్రాణం త్రిస్తుందనీ తెలియదా?" యని అతని అమాయకత్వానికి ఆశ్చెరువొందుతూ రవళించింది ఆలోచనలో కూడుకపోయి ఉపగుప్తుడు ఆ మె వేపు చూచాడు. "ఈ సింహంకంటే క్రూరమైనవి ఎన్నో ఈ ప్రపంచములో కలవు. అయినా మనము వాటిని నాశనము చేయ ప్రయత్నించము. ఈ జంతువు మనని అంధులను చేసే దురాశకంటె ప్రమాదకరమైంది కాదు. మనని బానిసలుగా చేసే కాంక్షలు మనని నాశనము చేసే మోహము ఈ సింహముకంటే ఎంతో క్రూరమైనవి, ఘోరమైనవి. అయినా తగదుగా మనం వీటితో పోరాడే ప్రయత్నం చేయము. అటువంటప్పుడు పాపు మీ సింహాన్ని మాత్రం ఎందుకు చావనిస్వాలి".

ఇదంతా వాసవదత్త శక్తికి మించిన వేదాంత ప్రవచనము. ఆమెకు ఉపగుప్తుడు కావాలి. అతడు చేసిన వాగ్దానం పాటింపబడాలి. అంతే "నేనెంతో ఉత్సుకతతో నీకోసంయిన్ని రోజులుగా చూస్తున్నాను. ఎందుకు రాలేదు? నీ వాగ్దానం మరిచావా లేక పాటించవలసిన అవసరం లేదనుకున్నావా?" "నేను వాగ్దానాన్ని మరువలేదు. అది ఉబుసు పోక్కకై చేసినది మాత్రమే కాదు. ఇంకా కాలం కలిసి రాలేదు. అందుకే నేనూ రాలేదు" అన్నాడు ఉపగుప్తుడు. "దేనికోసం వేచియున్నావయ్యా-సన్యాసి? యిప్పటికే చాలా కాలం గడిచింది. నేను మొదట నిన్ను చూచింది వసంతంలో అప్పుడే ఆహ్వానించాను నాతో ఉండుమని. దీర్ఘమైన భరించ శక్యంగాని గ్రీష్మంలో నిన్ను తలచుకుంటూనే గడిపాను. ఆ తర్వాత ఆ కాశం మేఘావృతమై పోయింది. చల్లని వర్షపు జల్లులు చిలికి.....జనాలి హృదయాలను ప్రణయ కలాపాలవేపు మళ్ళించాయి. అప్పటికీ నీవు రాలేదు. ఇప్పుడిది శిశిరం. నిండు చంద్రుడు ఆకాశములో దోబూచు లాడుచున్నాడు. ఇంతకంటె చక్కని రాత్రి ఎచ్చట దొరుకుతుంది..... ప్రణయాన్ని ప్రకటించు కొందుకు? ఇంకా దేనికోసం వేచి యున్నావయ్యా.....సన్యాసీ?" అని తియ్య తియ్యగా లలిత లలితంగా వాసవదత్త ప్రశ్నించింది.....ఉపగుప్తుడు మౌనం వహించాడు. ఆమె చెప్పుకపోతుంది ఆ వేళంలో— "కాలం వయస్సుకూ, అందానికీ శత్రువు అని నీకు తెలియదా? నీవు అలస్యంచేస్తే నావయస్సు మల్లిపోతుంది. నా అందం చెరిగిపోతుంది-నేను జరాభార పీడితనై, వికృత స్త్రీనై పోయినపుడు.....అప్పుడెపుడో నీవువస్తే.....నీకేం పనికొస్తాను?"

మొదటిసారి ఉపగుప్తుడు ఆమె వేపు ఉత్సుకతా పూర్ణ దృష్టితో చూచాడు. అందమూ, వయస్సు తాత్కాలికమే అని చెదరిపోయేనేనని తెలుసుకొనే జ్ఞానం ఆమెలో ఉంది. అయినా "కామం"అ నేజంజాటంలో పడి ఆమె ఈ విషయాన్ని సరిగా అర్థం చేసుకోవడములేదు. అందుచేత నిజమైన సుఖాన్ని లభింపజేసే మార్గాన్ని ఆమె ఎన్నుకొనలేకున్నది. ఈ విధంగా ఆలోచించి ఆ సన్యాసి ఆమెతో నమ్ర వాక్యాలలో "సంవత్సరం తిరుగముందే వస్తాను" అని చెప్పి వెళ్లిపోయాడు.

కాలచక్ర గమనం ఆగలేదు. సంవత్సరం గిరున తిరిగింది. ఇంకొక పక్షం రోజులయితే సంవత్సరం నిండుతుంది. వాసవదత్త ఉపగుప్తునికోసమై కన్నులు కాయలు కాచేటట్లు ఎదురు చూచింది. కాని ఆ సన్యాసి జాడా జవాబు లేదు. సన్యాసి తనమాట తప్పుతాడని ఆమె నమ్మలేకుండా ఉంది. అతని కోసం ఎదురుచూస్తూ తన నిత్య కర్మలలో లీనమైంది.

కొద్ది రోజుల అనంతరం. ఒకనాటి రాత్రి వాసవదత్త సుందర మందిరమంతా దివ్య దీపమాలాలంకృతమై కన్నులపండు వొనర్చుచున్నది. ఆమె తన ఒకానొక ప్రియుని గౌరవార్థం విందులూ వినోదాలు జరుపుతోంది. అతడొక అపరకుబేరుడు. వారసులెవరూలేని కారణంగా తన ఆస్తి నంతా వాసవదత్త పేర రాశాడు. ఈ ఆస్తినంతా వీలున్నంత త్వరలో తనదిగా చేసుకొనవలెననే దురాశ ఆమెలో జనించింది. ఈ దురాశ వెర్రి తలలువేసి..... అతిథులందరూ వెళ్ళిపోయిన తర్వాత ఆమె తన ప్రియుణ్ణి హత్యచేసేందుకు నిశ్చయించటంతో ఆగిపోయింది.

ఈలోగా విందులూ, వినోదాలూ సాగిపోతున్నాయి. వాసవదత్త అలంకరణ తారస్థాయి నందుకొంది. అందాల బరిణ, మురిపాల కుప్ప అతిథుల మధ్య ఆటూ యిటూ తిరుగాడుతూ ప్రడసోపేత భోజనాలను వారికి పట్టి పట్టి తినిపిస్తూ, మద్యాన్ని సేవింపజేస్తూంది. రాత్రి గడచినా కొద్దీ అతిథుల కోలాహలం మిన్నుముట్టుతోంది. అరుపులూ నవ్వులూ దశ దిశలా మార్మ్రోగుతున్నాయి.

అతిథులు ఒక్కొక్కరే సెలవు తీసుకొని వెళ్ళిపోయేసరికి అర్ధరాత్రి దాటింది. నౌకర్లు వెళ్ళిపోయారు. నగరమంతా మాటుమణిగింది. వాసవదత్తా, ఆమెను ప్రాణాధికంగా ప్రేమించి మృత్యువును వరించిన ఆమె ప్రియుడూ-తప్ప ఆ భవనంలో ఎవరూ లేరు. అతడు తప్పుత్రాగిపోయి సొక్కి లేవనుండాఉన్నాడు.

వాసవదత్త దీపాలు ఆర్పేసింది. తలుపులన్నీ బిగించింది. తన గదిలోకి వచ్చి వాడియైన ఒక కైజారును తీసికొని, ఆ హతభాగ్యుని గదికి చేరింది. అతడి నిస్సహాయస్థితి ఆమెను చ్మలింపనీయలేదు. ఆమెచట్ల అతని అపారమైన దయ, బ్రహ్మాండమైన ఉదారత ఆమె స్మృతిపథంలో లేవు. ఆమెలో అతనికిగల విశ్వాసానికి సైతం విలువ లేదు. అతని హత్యతో ఆమెకు తక్షణమే సంక్రమించగల అపారమైన ధనరాసులు ఆమె కళ్ళముందు జిగేలు జిగేల్‌మని మెరుస్తున్నాయి. ఆమె నిశ్చయం మరింత దృఢపడింది. ఆ వాడి కైజారు అతని హృదయసీమలో కన్నుమని నాటింది.

అతని చావు ఆమెను కలవరపరచలేదు. ఆమె చేసిన పనికి పగవనూ లేదు. ఆమె చింతల్లా నేరం తాలూకు ఛాయలన్నింటినీ పైకి పొక్కకుండా తుడిచిపెట్టడమే.

గంభీరమై భయదమైన ఆ అర్ధరాత్రి నిశ్శబ్దత భంగమైంది. ఆమె తలుపుపై దబా దబా ఎవరో బాదుతున్నారు. ఆమె ఉలికిపడింది. ఈ చప్పుడుకు పట్టణమంతా మేలుకొని తన నగరి ముందుకు చేరువాకేమోనని చలించింది. గిలా గిలా తన్నుకొంటూన్న ఆ నిర్భాగ్యుని శరీరం, విశాలమై పోతూన్న రక్తపు మడుగులు, తలుపుపై దబాదబా బాదుతూన్న ధ్వనులు. ఆమె కత్తిని దాచి చేతులు కడుగుకొని చెదరిన శేషములనూ చీరనూ సర్దుకుని తలుపు చేరింది. ఆమె నిర్భ్రాంత పోయింది. సన్యాసి ఉపగుప్తుడు. ఈతనిని ఆహ్వానించటానికి ఆమె ఎన్నోసార్లు ఎదురుచూచినా... ఈవేళ కానివేళ అతని రాక ఆమెను ఆనందపరచలేదు.

ఆమె మాట్లాడకముందే ఉపగుప్తుడు శాంతంగా గంభీరవచనాల్తో....."నిన్ను చూడాలనీ, నీవు నిద్రపోయావో, జాగ్రదవస్థలోనే యున్నావో చూదామనుకున్నాను. అందుకే యిలా వచ్చాను. ఈ రాత్రి సమయంలో వచ్చినందుకు అట్టే బాధపడవనుకుంటాను" అన్నాడు.

గజ గజా వణికి పోతూన్న తన శరీరాన్ని అదుపులో పెట్టేందుకు ఆమె ఎంతగానో ప్రయత్నించింది-ఎంతో నిర్భీకతతో అంది "యిప్పటికైనా వచ్చావు ఉపగుప్తా. నీకోసం ఎంతగానో వేచియున్నాను. మేల్కొనే ఉన్నాను. పరమ సంతోషంతో నిన్నాహ్వానిస్తున్నాను. రా, లోపలికి".

"మంచిది. తర్వాత వస్తాను. నీవు మేల్కొనేఉన్నా నీకళ్లు మాత్రం నిద్రి మత్తులో కూరుకొనే ఉన్నాయి". ఈ మాటలతో ఉపగుప్తుడు గిరున తిరిగి నడక సాగించాడు.

వాసవదత్త ఈ విధంగా అవజయాన్ని అంగీకరింపలేదు. ఆమె పణుకు ఎక్కడో ఎగిరిపోయింది. మేడపైనున్న మృత కళేబరాన్ని గురించి మరిచేపోయింది. ఎంతకాలంగానో ఆమె అణుచుకొన్న ఆశలు ఒక్కసారి పెల్లుబికినవి. చటుక్కున ఉపగుప్తుని ముందుకువచ్చి అతని చేతులందుకొంది. "సంవత్సరం తిరుగకముందే వస్తానన్న నీ వాగ్దానం మరిచావా? లేదు. నిన్ను యిలా ఎన్నటికీ వెళ్ళనివ్వన" అంది అనునయ పూర్వకంగా.

చేతులు వదలించుకొని ఉపగుప్తుడు "సంవత్సరం గడచిపోవుటకు ఇంకా కొద్ది రోజులుంది. తప్పకుండా వస్తాను, నిశ్చింతగా వుండు" అంటూ చకా చకా నడిచి పోయాడు. వదత్త యిల్లు చేరింది.

వాసవదత్త నేరం బయటపడ్డది. హత్యాధియోగంమీద ఆమెను విచారించారు. ధనవంతులైన స్నేహితులూ, బలుకుబడిగల ప్రియులూ ఆమెను రక్షింపలేకపోయారు. మృత్యుదండనని విధింపలేదు. వాసవదత్త వంటి వారికి ఆమె సంపద అందచందాలు లేకుండా పోవడమే కఠినాతి కఠిన శిక్షణా న్యాయమూర్తులు భావించారు. ఆమె ప్రాణం ఉండాలి. అందవికారిగా చేయబడాలి. ఆమె ముక్కు, చెవులూ, కళ్ళూ, చేతులూ కోసివేయబడాలి. ఆమె అపారమైన ధన సంపద లాక్కోబడాలి.

వాసవదత్త వారంరోజులు గడువును కోరింది. శిక్ష అమలుని న్యాయమూర్తులను అర్థించింది. "నేను చాలా కాలంనుండి వేచియున్న ప్రియుడు ఈ వారంలోగా కలుస్తాడు. ఒక్క వారం గడువు యివ్వండి. ఆ తర్వాత శిక్షనమలు పరచండి"

కాని ఆమె ప్రార్థనలు ఎవరూ అంగీకరించలేదు. ఆ ఘోరమైన శిక్ష అమలు జరుపబడింది.

వికృత రూపిణి వాసవదత్త నగరంలో నానా అవస్థలు పడుతూ తిరుగుతూంది. ఆమె ఈ దుర్గతికి కారణాన్ని ఒకరు విపణి వీధుల్లో బాకాలు పెట్టి ఊదుతున్నాడు.

జగదేక సుందరి వాసవదత్తను ఈ విధ గా చూచుట కడుబాధాకరంగా ఉంది. ఆమె అందం పటాపంచలైంది. ఆమె మిత్రులెవరూ ఆమెను యిప్పుడు ఓదార్చలేదు. ఆదరించరు. పైగా ఛీత్కరిస్తున్నారు.

కొద్ది రోజులకు ఉపగుప్తునికి వాసవదత్త దంతంతా తెలిసింది. వెంటనే ఆమె జాడ తెలుసుకున్నాడు. సమీపించి నెమ్మదిగా ఆమె నొసటిపై చేయిపెట్టి మెత్తగా మాట్లాడాడు. ఈతని మాటల్ని గుర్తించి కళ్ళులేని ముఖాన్ని అతనివేపు తిప్పి దయనీయమైన కంఠంతో యిలా అంది. "నా జాడ ఎందుకు తెలిసికొన్నావు ఉపగుప్తా? నా సుందరమైన శరీరం నువాసన లీనుతున్నదాడు, నా అందమైన ముఖారవిందం చంద్రునివలె వెలుగొందినదాడు నీవు రాలేదు. నిన్నెందుకు రమ్మన్నానో తెలుసుకోలేనంతటి మూర్ఖుడవా నీవు? లేక నీవు కూడా వెక్కిరించి పోదామని వచ్చావా?" ఉపగుప్తుడు, "నిన్ను వెక్కిరించాలనీ రాలేదు. నిన్ను పొందాలన్న అంధ స్వార్థంతోనూ రాలేదు-వాసవదత్త. వయస్సూ, అందమూ కొద్ది కాలం మాత్రమే ఉంటాయి సుమా. అధికారము, ధనమూ జారిపోవచ్చు. ఈ విషయం నీ అనుభవమే చెబుతుందికదూ? ఇవన్నీ నీలో క్వచిత్తుగా చేరినవి మాత్రమే. నీలోని అవశ్యకమైన భాగాలు మాత్రంకావు నీకు మాట యిచ్చాను. వచ్చాను. ఇప్పుడు చెప్పు వాసవదత్తా నన్నెందుకు రమ్మన్నావో చెప్పు?" అన్నాడు.

వాసవదత్త సన్యాసి భావాన్నర్థం చేసికొంది. చెప్పేందుకింకేముంది నీకు? ఇప్పుడు నాకు తెలిసింది, నేనింతకాలమూ ఎండమావులను మాత్రమే తరుముకుంటూ జీవించానని ఓ! జ్ఞానమూర్తీ, నీవే చెప్పాలి నాకు. నీ మాటలు నా అపారమైన దుఃఖాన్ని తేలికపరుస్తాయి. ఇదంతా నాకు ముందే ఎందుకు చెప్పలేదయ్యా సన్యాసీ! .....నన్నీ బాధలనుండి రక్షించేవాడివి కదా?....." అని విచారంతో అంది వాసవదత్త.

నెమ్మదిగా ఉపగుప్తుడు మాట్లాడుతున్నాడు. "ఇంతకుముందే చెబుతే నీకు అర్థమై యుండేదికాదు. నా మాటల్లోని సత్యాన్ని యిప్పుడు గుర్తించే స్థితిలో ఉన్నావు. కనుక ఏ సంకోచములేక మాట్లాడుతాను వాసవదత్తా చూడూ! సాధారణంగా జీవితమంతా బాధామయం. ఈ బాధ కంతటికి మూల కారణం-కోరిక. ఇంద్రియాలకు తృప్తినిచ్చేది, ధనాన్ని, జీవిత సౌఖ్యాన్నీ ఆశింపజేసేదీ ఈ-కోరికే. దురాశతో అంధురాలివైపోయి, మోహానికి బానిసవైనావు. ఇదే నిన్ను తప్పుదారిన పెట్టింది. ప్రతి మంచిపని కొంత మేలును, ప్రతి చెడుపని కొంత చేటునీ సంతరించిపెడుతుంది. మనో వాక్కాయ కర్మలతో నీవేమి చేసినా.....నైతికమైన శాసనాన్ని ఉల్లంఘించలేవు.....నిజమైన ఆనందము, సత్యమైన ఆలోచనలు, సత్యమైన విశ్వాసాలు, సత్యమైన ఉద్దేశ్యాలు, సత్యమైన నడవడి, సత్యమైన జీవిత విధానంలో యిమిడియున్నవి. ఈ దారిన నడిచే మానవుడు తనను తాను జయిస్తాడు. అటువంటి మానవునికి ఓటమి, బాధ, దుఃఖము అనునవేవీ ఉండవు.

వాసవదత్త సన్యాసి చరణాలపై వాలింది—"నాకు గురుడవూ, సచివుడవూ నీవే. నాకీబాధనుండీ దుఃఖాన్నుండీ విముక్తి కలిగించు".

సన్యాసి ఆమెను మెల్లగా లేవనెత్తాడు. ఇద్దరూ సమీపంలోని బౌద్ధ విహారంవేపు నడిచారు. తథాగతుని అష్టాంగ మార్గాన్ని అనుసరించి వాసవదత్త మనశ్శాంతిని పొందింది.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

21-8-1960 ఆదివారము నుంచి 27-8-1960 శనివారము వరకు

గ్రహగతి: వృషభములో కుజుడు- కర్కాటకములో 23 వరకు బుధుడు- సింహములో శుక్ర, రవి, రాహువులు 24 నుంచి బుధుడు-ధనుస్సులో శని, గురులు - కుంభములో కేతువు - కర్కాటక, సింహ, కన్యా, తులలయందు చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖము ఇనుమడించి యుంటుంది. సంతాన యోగక్షేమములు మేలుగాఉంటవి. కాని హాని, చిత్తచాంచల్యము, కుటుంబ అరిష్టము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 23 వరకు శుభము 24 నుంచి దరిద్ర దశ. 25, 26, 27 తేదీలు మంచివి. అశ్విని - 22 వరకు ధన విషయమై ప్రయత్నము 23 నుంచి ఆకస్మిక ధన వ్యయము, 23 ఇష్టమిత్రగోష్ఠి, శుచియైన వస్త్రధారణ, 27 బంధుదర్శనము, ధన లాభము. భరణి- 22 వరకు మిత్రజనవళ కార్యానుకూల్యము.23 నుంచి ఆత్మబంధు వైషమ్యము, 23 బంధుదర్శనము, అధిక వ్యయము. కృత్తిక - 22 వరకు ఆకస్మిక రాజసన్మానము 23 నుంచి ప్రాణమిత్ర వైషమ్యము, 24 ఇష్టమిత్రగోష్ఠి, కలసివచ్చిన పని చెడుట.

వృషభం.

కృత్తిక 2, 3, 4 పాదములు,
రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. కలహము, హాని, లోకుల చూపులో చులకనయగుట, దుఃఖము, ఖేదము సంప్రాప్తమవుతవి. ఇట్లున్నా శుభప్రాప్తి యుంటుంది. 23 వరకు వ్యయము 24 నుంచి ఇనుమడించిన శుభము. 21, 27 తేదీలు మంచివి. రోహిణి- 22 వరకు యత్నీకృత కార్యసాధనము 23 నుంచి ధన విషయమై ప్రయత్నము, 24 బంధుదర్శనము, శరీరశ్రమ, 25 ఇష్టమిత్రగోష్ఠి, శరీర పీడ. మృగశిర- 23 వరకు నూతన కార్యనిర్మాణము. 23 నుంచి నూతన వ్యాపార ప్రయత్నము, 25 బంధుదర్శనము, దేవతాభక్తి, ఇష్టమిత్రగోష్ఠి, ఇతరులవలన శ్రమ.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు,
ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. పౌఖ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగాఉంటుంది. కాని కలహము, దండుగలు, సంతాపము సంప్రాప్తమవుతవి. 23 వరకు లాభము 24 నుంచి వ్యయము. 22, 23 తేదీలు మంచివి. ఆర్ద్ర- 22 వరకు మిత్రజన సల్లాపము 23 నుంచి ఆకస్మిక రాజసన్మానము, 21 ఇష్టమిత్రగోష్ఠి, ధన వ్యయము, 25 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్తులాభము, 26 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము.పునర్వసు- 22 వరకు వంచకులైన మిత్రులవల్ల మోసము 23 నుంచి మిత్రజన సహాయము, 21 బంధుదర్శనము, ధన నిక్కచ్చి; 26 బంధుదర్శనము, జ్యోతిష విద్యాప్రకాశనగము, ఇష్టమిత్రగోష్ఠి, శ్వేతవస్తులాభము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,
పుష్యమి, ఆశ్లేష.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. అదృష్టముపట్టే లక్షణములున్నవి. కాని కలహము, హాని, భీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 23 వరకు నిర్బంధ పరిస్థితి 24 నుంచి లాభము. 25, 26 తేదీలు మంచివి. పుష్యమి- 22 వరకు విచిత్రవస్తులాభము 23నుంచి సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి, 22 ఇష్టమిత్రగోష్ఠి, కామచింత, 26 బంధుదర్శనము, ధన లాభము, 27 ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛా విహారము. ఆశ్లేష- 22 వరకు యత్నీకృత కార్యాలస్యము 23 నుంచి ప్రయత్నముతో కార్యసాధనము, 22 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ, 27 బంధుదర్శనము, మతిమరపు, ఇష్టమిత్రగోష్ఠి, వినోదక్రీడాసక్తి.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని పీడ, ద్విగుణీకృత భీతి, స్థాన చలనము, ధన నష్టము సంప్రాప్తమవుతవి.23వరకు అనారోగ్యము 24 నుంచి నిర్బంధ పరిస్థితి. 27వ తేదీ మంచిది. మఘ- 22 వరకు సాహస కార్యావలంబనము 23 నుంచి ఆకారణ శత్రుత్వము, 23 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము, 27 బంధుదర్శనము, ధన లాభము. పుబ్బ- 22 వరకు నూతన వ్యాపార ప్రయత్నము 23 నుంచి కించిద్ధనలాభము, 23 బంధుదర్శనము, అమితాహార భక్షణము. ఉత్తర- 22 వరకు యత్నకార్యదీక్ష 23 నుంచి యత్నీకృత కార్యాలస్యము, 24 ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,
హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ఐశ్వర్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఆరోగ్యము బాగుండదు. హాని, త్రిగుణీకృత వ్యయము సంప్రాప్తమవుతవి. 23 వరకు ఇనుమడించిన సంతోషము 24 నుంచి ఇనుమడించిన అనారోగ్యము. హస్త- 22 వరకు మహామహుల మైత్రి 23 నుంచి భూ సంబంధ వ్యవహారములయందు అలసట, 24 బంధుదర్శనము, భోజనము వల్ల నీరసము, 25 ఇష్టమిత్రగోష్ఠి, విచిత్రవస్తుసందర్శనము. చిత్త-22 వరకు స్వాధికారాభివృద్ధి 23 నుంచి రాజకీయ వ్యవహార జయము, 25 బంధుదర్శనము, సంఘములో గౌరవము, ఇష్టమిత్రగోష్ఠి, మంద వ్యవహారములు.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,
విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సంపద ఎడతెగకుండా ఉంటుంది. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని ఆపద, క్లేశము, భీతి సంప్రాప్తమవుతవి. 23 వరకు శత్రునాశము 24 నుంచి ఇనుమడించిన సంతోషము. 21వ తేదీ మంచిది. స్వాతి- 22 వరకు ప్రయత్నముతో కార్యస

వారపు మార్కెట్ వివరాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
కమీషన్ అండ్ కమీషన్ ఏజంట్
ఉప్పుగూడ - హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 20
(పట్లా ఒక్కంటికి 130 సేర్లు)

హామకరాంటు	68-0-0 71-0-0
గర్కలు	59-0-0 61-0-0
పాలకుర్లు	65-0-0 67-8-0
24 నంబర్లు	75-0-0 77-0-0
బంగారుతీగెలు	71-0-0 76-12-0
గుజ్జులు	68-0-0 71-0-0
గొట్టె బియ్యం	58-0-0 60-0-0
కుసుమబియ్యం	66-0-0 67-8-0
దొడ్డు బియ్యం	61-0-0 64-0-0
పెంబర్లు సాం	64-0-0 67-0-0
పాంబర్లు పాం	
కొత్త పాంబర్లు	78-0-0 81-0-0
మూకలు	41-0-0 50-0-0
వరంగల్ పాం. పాం	
బస్రీగోధుమలు	72-0-0 78-0-0
కుమ్మలు	64-0-0 67-8-0
కందులుపెద్దవి కొ	52-0-0 55-0-0
కందులుచిన్నవి కొ	45-0-0 50-8-0
